
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in

CA. China Masthan T
94188 66666

సంపుటి : 24 | సంచిక : 9 | ది. 4-3-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

డిజిటల్ అక్షరాస్యత రాష్ట్రంగా మారాలి

- ప్రజల్లో డిజిటల్ అక్షరాతస్య పెంపొందించాలి
- వాట్సాప్ గవర్నెన్స్ సమర్థంగా ఉపయోగించుకునేలా చేయాలి
- ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్‌లోనే పొందేలా చూడాలి
- దీని ఉపయోగితపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్లు ఈ బాధ్యత తీసుకోవాలి
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- ఈ నెలాఖరుకు వాట్సాప్‌లో 300 రకాల సేవలందిస్తామన్న అధికారులు

అమరావతి,మార్చి 3 (వార్తాప్రభ) : రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ డిజిటల్ అక్షరాస్యుడిగా మారాలి, తద్వారా రాష్ట్రాన్ని సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పీపుల్స్ పర్సెప్షన్, ఆర్టీజీఎస్ పైన సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ప్రగతి గురించి సమీక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సులభంగా ఉపయోగించుకునేలా, ప్రభుత్వం నుంచి ఏ సేవ కావాలన్నా అధికారులు, కార్యలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తమ ఫోనులో వాట్సాప్ ద్వారా తమకు కావాల్సిన సేవలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తోందన్నారు. దీనిపై ప్రజల్లో ఇంకా కొంత అవగాహన తక్కువగా ఉందని, ప్రజలందరూ సమర్థవంతంగా వాట్సాప్ గవర్నెన్స్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ బాధ్యత తీసుకుని తమ జిల్లాలో ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

వాట్సాప్ ద్వారా అర్జీలు ఇవ్వొచ్చు.. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు కేవలం ప్రభుత్వం నుంచి సేవలు పొందడమే కాదని, ఫిర్యాదులు, అర్జీలు కూడా పెట్టుకోవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సదుపాయం గురించి ప్రజలకు వివరించాలన్నారు. నిరక్షరాస్యులు కేవలం తమ ఫిర్యాదును వాయిస్ ద్వారా కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వానికి తెలిపే సదుపాయాన్ని త్వరలో కల్పించబోతున్నామని తెలిపారు. పౌరుల్లో డిజిటల్ అక్షరాస్యత పెరిగితే వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగిత కూడా పెరుగుతుందన్నారు. వాట్సాప్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించుకునే సదుపాయం కల్పించే చర్యలు కూడా వేగంగా చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. డేటా లేక్ ఏర్పాటు డేటా అనుసంధాన ప్రక్రియ కూడా వేగవంతంగా జరగాలన్నారు. డేటా లేక్ ఏర్పాటు చేయడంలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న అత్యుత్తమ ప్రమాణాలను పాటించాలన్నారు.

నెలాఖరుకు 350 సేవలు.. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం 200 రకాలైన సేవలు ప్రజలకు అందిస్తున్నామని ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెలాఖరులోపు మరో 150 అదనపు సేవలు కల్పిస్తామని తద్వారా వాట్సాప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు 350కి చేరుతాయన్నారు. తదుపరి దశలో మొత్తం 500 సేవలు కల్పిస్తామన్నారు. మే నెలలో మొదటి దశ డేటా లేక్ ఏర్పాటు పూర్తి చేస్తామని వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకుని ఒన్ స్టేట్ ఒన్ యాప్ విధానంలో ప్రజలకు అన్ని సేవలు కేవలం ఒక ప్లాట్‌ఫాంలో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

అన్న క్యాంటీన్లలో భోజనం భేష్.. అన్నా క్యాంటీన్లలో భోజనం రుచికరంగా ఉందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీపుల్స్ పర్సెప్షన్‌పై సీఎంకు అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. అన్న క్యాంటీన్ల నిర్వహణపై 90 శాతం ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. అన్న క్యాంటీన్లలో వడ్డిస్తున్న భోజనం రుచికరంగా, నాణ్యత ఎలా ఉంది అని అడిగిన ప్రశ్నకు భోజనం చాలా బాగుందని 94 శాతం మంది ప్రజలు అభిప్రాయపడ్డారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత ఎలా ఉంది అని అడిగిన ప్రశ్నకు 96 శాతం మంది అన్న క్యాంటీన్లు నీట్‌గా ఉన్నాయని అభిప్రాయపడగా, 4 శాతం మంది మాత్రం పరవాలేదు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే పింఛను పంపిణీపైన కూడా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. పింఛను పంపిణీ చేసే సిబ్బంది ప్రవర్తనపై 82.5 శాతం మంది సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎక్కడైతే ప్రజలు అసంతృప్తి ఎక్కువగా వ్యక్తం చేశారో అక్కడ సమస్యలు ఏంటీ అనేది తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, అటవీశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. సీఎం కార్యదర్శులు ముద్దాడ రవిచంద్ర, పీఎస్ ప్రద్యుమ్న, రాజమౌళి, హోంశాఖ ఐటీ సెల్ ఐజీ శ్రీకాంత్, ఐజీ ఈగల్ ఆర్ కె రవికృష్ణ, సీఈఓ వి. కరుణ, ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి

- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్స్‌లు ఇవ్వండి
- తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ,మార్చి 3 (వార్తాప్రభ) : కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకుపోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లోనూ ఏపీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి

- దశలవారీగా స్కూళ్లలో ప్రహరీగోడల నిర్మాణం చేపడతాం
- నాడు-నేడు అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి,మార్చి 3 (వార్తాప్రభ) : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి ప్రహరీగోడల నిర్మాణానికి 3వేలకోట్లు అవసరం, ఉపాధి హామీ, మన బడి మన భవిష్యత్తు నిధుల కన్వర్జెన్స్ తో దశలవారీగా ప్రహరీగోడల నిర్మాణం చేపడతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీగోడల నిర్మాణం, నాడు-నేడు అక్రమాలు, అసంపూర్తిగా నిలచిపోయిన భవనాలు, కనీస మౌలిక సదుపాయాలు, డ్రగ్స్ నివారణపై శాసనసభ్యులు అదితి గజపతిరాజు (విజయనగరం), మిరియాల శిరీషకుమారి (రంపచోడవరం), బండారు శ్రావణి శ్రీ (శింగనమల), పల్లె సింధూర రెడ్డి (పుట్టపర్తి) అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... ఇటీవల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, అవుట్ కమ్స్ పై స్టార్ రేటింగ్ ఇచ్చాం. కనీస మౌలిక సదుపాయాలు లేని 1,2 స్టార్ రేటింగ్ పాఠశాలలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు, బెంచిలు, టాయ్ లెట్లు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టాం. ఈరోజు గౌరవ శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటుచేస్తున్నాం. గత ప్రభుత్వం 117 జీఓతో నిరుపేద పిల్లలకు విద్యను దూరం చేసింది. గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వ స్కూళ్లలో 12లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయారు. 117 జీఓకు ప్రత్యామ్నాయంపై ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చిస్తున్నాం. నాడు-నేడులో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు సంబంధించి వివరాలు సేకరించి, వాటిని పూర్తిచేస్తాం. 117 ప్రత్యామ్నయంపై చర్చించిన తర్వాత టీచర్ ట్రాన్స్ ఫర్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బిల్డ్ చేస్తాం. గత ప్రభుత్వం చేపట్టిన నాడు %-% నేడు పనులపై అనేక ఆరోపణలు వచ్చాయి, 117 జీఓ కారణంగా పనులు ప్రారంభించిన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి. నాడు-నేడు అవతకవకలపై నివేదిక తెప్పించుకుని, సభ్యులతో చర్చించిన తర్వాత చర్యలు తీసుకుంటాం. రంపచోడవరం నియోజకవర్గంలో 80పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉంది. ఇక్కడ ప్రత్యేక పథకం ద్వారా మౌలిక సదుపాయాలు పూర్తిచేస్తాం. కెజిబివిలకి సంబంధించి నూరుశాతం ప్రహరీగోడలను ఈ సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తిచేస్తాం. రాబోయే 3నెలల్లో సిసి టివి, లైటింగ్ ఏర్పాటుచేస్తాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వంతోపాటు సభ్యులంతా బాగస్వాములు కావాలి. పాఠశాలలకు స్టార్ రేటింగ్ తోపాటు లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ లో సంస్కరణలు తెస్తున్నాం. సభ్యులు వారి నియోజకవర్గాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద నిధులు సమీకరించుకొని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషిచేసి, స్టార్ రేటింగ్ మెరుగు పర్చాలి. అందరూ కలసికట్టుగా ప్రహరీగోడలు, బేసిక్ ఇన్ ఫ్రా కు చొరవచూపాలి. రాబోయే అయిదేళ్లలో ప్రభుత్వ స్కూళ్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ చెప్పారు. డ్రగ్స్ నివారణకు చేపడుతున్న చర్యలపై లోకేష్ సమాధానమిస్తూ... డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ చేపడుతున్నాం. గంజాయి కారణంగా ఒక తరం ఎలా నాశనమవుతుందో తెలియజెప్పి, విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు ప్రతిపాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటుచేస్తున్నాం. వీటిని రాష్ట్రవ్యాప్తంగా అన్నిపాఠశాలలు, కాలేజిల్లో ఏర్పాటు చేస్తాం. పదోతరగతి, ఇంటర్ పరీక్షల తర్వాత ఈ క్లబ్బులను యాక్టివేట్ చేస్తామని అన్నారు.

పేదలందరికీ ఇళ్ల పట్టాలు

- ఇప్పటికి 70 వేల దరఖాస్తులు
- జగనన్న ఇళ్ల పథకంలో అవకతవకలను నిగ్గు తేలుస్తాం
- శాసనమండలిలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,మార్చి 3 (వార్తాప్రభ) : పేదలందరికీ ఇళ్ల పథకం కింద రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలను ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి పేద వాడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇళ్లు ఉండాలనేది టీడీపీ విధానమని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గత నెలలో ఇందుకు సంబంధించి జీవో ఇవ్వగా ఇప్పటి వరకు 70,238 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుదారులెందరో లెక్క తేలిన తర్వాత ప్రభుత్వ భూములు ఉన్న చోట కేటాయింపులు చేస్తామని, ప్రభుత్వ భూములు లేకుంటే ప్రయివేట్ భూములసయినా సేకరించి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పారు. సోమవారం రాష్ట్ర శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు రాజశేఖర్, హనుమంతురావు తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం 30 లక్షల పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చిందని చెప్పగా దాన్ని మంత్రి అనగాని ఖండించారు. 22 లక్షల పట్టాలు మాత్రమే ఇవ్వగా అందులో ఏడు లక్షల మంది ఆ పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ముందుకు రాలేదని, వీరంతా ఎవరని ప్రశ్నించారు. వీరు నిజంగా అర్హులైతే రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సెంటు స్థలం మాత్రమే ఇవ్వగా మా ప్రభుత్వం రెండు, మూడు సెంట్ల స్థలం ఇస్తోందన్నారు. అంతేకాక ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, గత ప్రభుత్వం కేవలం రెండున్నర లక్షల రూపాయలను మాత్రమే, అది కూడా కేంద్ర ప్రభుత్వం నిధులనే ఇచ్చారని చెప్పారు. జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణంలా మారిందన్నారు. లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ధనవంతులు, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు, అనుయాయులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారన్నారు. ఇళ్ల పట్టాల కోసం భూముల కోనుగోలు లోనూ పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. నివాసయోగ్యం కాని భూములను, శ్మశానాలు, డంపింగ్ యార్డులు పక్కనున్న భూములను, వర్షం వస్తే మునిగిపోయే భూములను రెండింతలు, మూడింతలు అధిక ధరలకు ప్రభుత్వంతో కొనిపించారన్నారు. మొత్తం 10,500 కోట్ల రూపాయలతో 26 వేల ఎకరాల ప్రయివేట్ భూములను కొనుగోలు చేశారన్నారు. ఇందులో నుండి వేల కోట్ల రూపాయలు వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. అయితే జగనన్న ఇళ్ల పథకంలో జరిగిన అవకతవకలన్నింటిని నిగ్గు తేలుస్తామని అన్నారు. కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే అందరికీ ఇళ్ల పథకాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వాడికి ఇంటి పట్టా ఇచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

రాజధాని ప్రాంతంలోని భూముల నకిలీ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో...మొవ్వ సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్...

అవనిగడ్డ,మార్చి 3 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా మొవ్వ మండలం మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాజధాని ప్రాంతంలోని భూములను నకిలీ రిజిస్ట్రేషన్ (జిపిఏ)చేసిన సబ్ రిజిస్ట్రార్ ఏ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి ఉత్తర్వులు జారీ చేశారు. బాధిత మహిళ మంత్రి లోకేష్ ను కలిసి జరిగిన మోసాన్ని వివరించి న్యాయం కోరడంతో రంగంలోకి దిగిన మంత్రి నారా లోకేష్ కార్యాలయ బృందం ఆరా తీయడంతో నకిలీ రిజిస్ట్రేషన్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మంగళగిరిలోని రాజధాని ప్రాంతానికి చెందిన ఓ రైతుకు ప్రభుత్వం వెయ్యి గజాల భూమిని కేటాయిం చింది. సదరు రైతు మరణించడంతో ఆయన భార్య అనుభవదారిగా ఉన్నారు. ఆ భూమిపై కన్నేసిన అక్రమార్కులు, నకిలీ ఆధార్ కార్డు సృష్టించి ఎనీవేర్ ఆప్షన్ క్రింద గత నెల 20వ తేదీన మొవ్వ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నకిలీ రిజిస్ట్రేషన్ (జిపిఏ) చేయించారు.భూమిని విక్రయించేందుకు అక్రమా ర్కుడు యత్నించగా విషయం తెలుసుకున్న రైతు భార్య మంత్రి లోకేష్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిం ది. లోకేష్ కార్యాలయ బృందం ఆరా తీయడంతో నకిలీ రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. మొవ్వ సబ్ రిజిస్టర్ లాగి న్ లోని నకిలీ జిపిఏ రిజిస్ట్రేషన్ ను రద్దు చేశారు. ఘటనపై మంగళగిరి పోలీసులు మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విచారించి నట్లు సమాచా రం.అక్రమానికి పాల్పడిన సబ్ రిజిస్టర్ సత్యనారా యణ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి ఆదేశాలు జారీ చేశారు.అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్ అంశం తీవ్ర చర్చనీయాంశమైంది.

ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

అమరావతి,మార్చి 3 (వార్తాప్రభ) : ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారు. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబుల ఎమ్మెల్సీ పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి తరపున డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు, పవన్ కోసం పిఠాపురం ఎమ్మెల్యే సీటును త్యాగం చేసిన టీడీపీ నేత వర్మకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది.

ఉప రాష్ట్రపతి వెంట రాజ్యసభ సభ్యుడు సానా

కాకినాడ,మార్చి 3 (వార్తాప్రభ) : భారత ఉపశరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ హైదరాబాద్ పర్యటనలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పాల్గొన్నారు.ఉప రాష్ట్రపతి హైదరాబాద్ ఐఐటీ సందర్శనకు వచ్చారు.ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు శంషాబాద్ ఎయిర్ పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం ఉప రాష్ట్రపతి వెంట హైదరాబాద్ ఐఐటీని సందర్శించారు. ఐఐటీ విద్యార్థులతో జగదీప్ ధన్ కర్ భేటీ అయ్యారు.

వీరేశలింగం హిందూ స్మశాన వాటిక భూముల రీ సర్వేకు వినతి

విస్సన్నపేట,మార్చి 3 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని వీరేశలింగం హిందూ స్మశాన వాటికను రి సర్వే చేసి హద్దులు చూపించాలని ఏపీ బీజేపీ ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎన్ సూరిబాబు రెవెన్యూ కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు . దాతల సహకారంతో కర్మల భవనం అస్థికల బాక్సులు దహన షెడ్డు మినీ వాటర్ ట్యాంక్ తదితరాలను ఏర్పాటు చేసుకునేందుకు ఓల్డ్ ఎఫ్ఎంబి నందు ఉన్న హద్దులను రీ సర్వే ద్వారా వెలికి తీయాలని ఆయన కోరారు.

మెదడువాపు వ్యాధి చిన్నారికి ఆర్థిక సహాయం అందించిన వికాస్ టెక్నో

విస్సన్నపేట,మార్చి 3 (వార్తాప్రభ) : స్థానిక వికాస్ టెక్నో పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న ఐశ్వర్య మెదడు వాపు వ్యాధి తో వైద్య సేవలు పొందుతూ ఉండటంతో వికాస్ విద్యాసంస్థల అధినేత యన్ నర్సిరెడ్డి విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది సంయుక్తంగా 80 వేల రూపాయలు హాజరు అందించారు. ఈ సందర్భంగా వికాస్ విద్యా సంస్థల డైరెక్టర్ వేమన నర్సిరెడ్డి మాట్లాడుతూ కష్టాలలో ఉన్నవారికి సహాయం చేయడం విద్యార్థి దశనుండే ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చుకోవాలని అన్నారు. ఈ యజ్ఞంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆమె అభినందించారు .చిన్నారి వైద్యఖర్చుల నిమిత్తం ఎవరైనా విరాళాలు పంపించదలచిన ఫోన్ పే నెంబర్ 8008257291 (ప్రవళిక బెల్లపు చిన్నారి ఐశ్వర్య మదర్) కు పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

బెల్ట్ షాప్ లపై ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు దాడి...

- నాలుగు కేసులు నమోదు...
- 124 మద్యం బాటిళ్లు స్వాధీనం.

పెడన,మార్చి 3 (వార్తాప్రభ) : బెల్ట్ షాపులపై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కొరడా ఝళిపించారు. మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బందరు మండలం పోతేపల్లి పెడన పట్టణం వీవర్స్ కాలనీ గూడూరు మండలం పిండివానిపాలెం తదితర ప్రాంతాల్లో ఈ దాడులు నిర్వహించారు. విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సయిజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్పరసా వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు.ఈసందర్భంగా గంజాల రామచంద్రరావు పేరక శ్రీకాంత్ పామర్తి నాగరాజు షేక్ మదర్ భీ అనే నలుగురిని అరెస్ట్ చేసి నాలుగు కేసులు నమోదు చేసారు. అలాగే 124 క్వార్టర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న బాటిళ్ళ ను చిలకలపూడి ఎక్సయిజ్ స్టేషన్ కు అప్పగించారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ తో పాటు ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్. రామశేషయ్య హెచ్ సి మధు సిబ్బంది పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఆదిత్య స్కూలు 18వ వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి

అమలాపురం,మార్చి 3 (వార్తాప్రభ) : అమలాపురంలోని ప్రసిద్ధ విద్యా సంస్థ ఆదిత్య స్కూల్ 18వ వార్షికోత్సవాలు మార్చి 1,2 వ తేదీలలో కామనగరువులో స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులతో సభా ప్రాంగణం కిక్కిరిసింది, సాంస్కృతిక ప్రదర్శనలు, పురస్కారాల విభాగాలు, ప్రేరణాత్మక ఉపన్యాసాలతో ఈ ఉత్సవాలు చైతన్యవంతంగా సాగాయి. ఈ కార్యక్రమం ప్రారంభంలో, ప్రధాన అతిథిగా పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి,అమలాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి డాక్టర్ గీతిక, ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రిన్సిపాల్ రాంప్రసాద్ సహా గౌరవ అతిథులు జ్యోతి ప్రజ్వలనం చేసారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వేదికను రంగులతో నింపారు. పారంపర్య నృత్యాలు, దేశభక్తి గీతాలు, పర్యావరణ సంరక్షణపై స్కిట్లు,ఆధునిక నృత్యాలు ప్రేక్షకులను మైమరిపించాయి. విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో విశిష్ట సాధన చేసిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేయబడ్డాయి. ప్రధాన అతిథి జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో పాటు సామాజిక బాధ్యతలను అర్థం చేసుకోవాలని అన్నారు.ఆదిత్య స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర క్విజ్ కార్యక్రమాలలో చాలా చక్కగా తమ ప్రతిభను చూపించారంటూ, స్కూలు జ్ఞాపకాలు జీవితంలో మర్చిపోలేనివి. ప్రతీ ఒక్క విద్యార్థికీ ఒక కల ఉంటుంది. ఆ కలను సాకారం చేసుకునేందుకు ప్రతీ విద్యార్థి కష్టపడాలని, ప్రతీ విద్యార్థికి నేను చెప్పేది ఒక్కటే పెద్ద పెద్ద కలలు కనండి, వాటిని నిజం చేసుకునేందుకు బాగా కష్టపడండని అన్నారు. ఈ సందర్భంగా గమ్యం కొరకు ఎలా చేరుకోవాలో ఒక పిట్ట కథను చెప్పారు. ఒక విద్యార్థి తన గురువుతో కలిసి సముద్రపు ఒడ్డున నడిచి వెళుతున్నారు. వారికి ఒక చిన్న సముద్రపు తాబేలు కనపడింది. గురువు ఆ తాబేలును సముద్రంలోకి పంపుతుండగా,విద్యార్థి అడిగాడు ఎందుకు ఒక్క తాబేలే కదా దీని వల్ల ఉపయోగం ఎమిటని, అప్పుడు గురువు చెప్పారు మనం తాబేలును చూసి నేర్చుకోవాలి. ఒక అడుగుతో తన ప్రయాణం మొదలుపెడుతుంది తన గమ్యం కొరకు కొనసాగుతుంది. మీరుకూడా దానిని ఆదర్శంగా తీసుకోవాలని గురువు చెప్పారని నీతి కథను చెప్పారు.ప్రతీ విద్యార్థికీ తల్లి తండ్రులే మొదటి గురువులు,వారు తమ పిల్లల విషయంలో ఎంతో శ్రద్ద తీసుకోవాలని అన్నారు. ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్.నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. తమ పిల్లలకు సమయం కేటాయిస్తూ, వారికి సమాజంలోని మంచి చెడులను వివరిస్తూ వారితో స్నేహపూర్వకంగా మెలగాలని విజ్ఞప్తి చేసారు. ప్రతీ విద్యార్థి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి స్కూలును నంబర్ వన్ గా నిలబెడుతున్న స్కూల్ అధ్యాపక సిబ్బందిని ఛైర్మన్ అభినందించారు. ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినీ తాము తీర్చిదిద్దతున్నామని వారు తమ కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా ఉపయోగ పడేలా వారిని మలుస్తున్నామని అన్నారు.స్కూలు జీవితం కేవలం విద్యకే కాకుండా, ఆటలు , పాటలు,వినోదం, విజ్ఞానం అన్నీ వారికి అందుబాటులో ఉంచి వారికి మానసిక ఉల్లాసంతో పాటుగా, శారీరక దృఢత్వం పెంపొందించేందు కృషి చేస్తున్నామని అన్నారు. తమ ఛైర్మన్ శేషారెడ్డి ఆధ్వర్యంలో ఈ విద్యా సంస్థలు ఎంతో ఎత్తుకు ఎదిగినా, మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు అధ్యాపక బృందం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు నిషాంతి, గీతికలకు ఛైర్మన్ శేషారెడ్డి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో జరుగగా, అమలాపురంలోని కామనగరువు స్కూలు అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రముఖ పారిశ్రామిక వేత్త గణేశుల రాంబాబు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు కలయిక

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముద్రగడ

కిర్లంపూడి,మార్చి 3 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1982-83 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో తరలి వచ్చి సందడి చేశారు. 1982-83 సంవత్సరంలో 10 వ తరగతి చదువుకుని ఉన్నత చదువుల కోసం విడిపోవడమే కాకుండా, వివిధ రంగాలలో స్థిరపడి పిల్లా పాపలతో కుటుంబ సభ్యులతో హాయిగా గడిపేస్తున్నారు. సుమారు 41 సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలనే తపనతో వ్యాపార రంగంలో స్థిరపడిన రాజుపాలెం గ్రామానికి చెందిన రాజుపాలెం మాజీ సర్పంచ్, ప్రముఖ పారిశ్రామికవేత్త గణేశుల రాంబాబు, ఆయన సోదరుడు గణేశుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులతో ఆదివారం సుమారు 41సంవత్సరాల తర్వాత అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేశుల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ముఖ్య అతిథిగా హాజరవ్వడమే కాకుండా,పూర్వ విద్యార్థులను చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. 41 సంవత్సరాల తర్వాత పాఠశాలకు కుటుంబ సభ్యులతో తరలివచ్చిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితులను కలుసు కోవడమే కాకుండా, గత స్మృతులను నెమరు వేసుకున్నారు. తాము ఏ ఏరంగాల్లో స్థిరపడ్డామో వేదిక ద్వారా స్నేహితులకు ఒకరినొకరు పరిచయం చేసుకుని కుటుంబ స్థితిగతులను వెల్లడించారు.ఈ సందర్భంగా పాఠశాల స్థలదాత సంతతికి చెందిన దాతారం బాబు దంపతులను,సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.ఎస్.రాంకుమార్, సీనియర్ వైద్యాధికారి, ఎం. తిరువెంగళాచార్యులు,గణేశుల రాంబాబు, లక్ష్మణరావు సోదరులను, రాంబాబు మాతృమూర్తి గణేశుల రాజామణిని ఘనంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. భోజన విరామం అనంతరం పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో ఎంతో ఆనందంగా గడిపారు. దిడ్డి గణపతి, సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దాడి కోటేశ్వరరావు,దాడి ఉమామహేశ్వరరావు, గోళ్ళ బాబి, కర్రి ఆదిలక్ష్మి,గోగుల రమణి,రెడ్డం కనకరత్నం,ఆకుల ఏడుకొండలు, అడబాల శేఖర్,మర్రిపూడి శేషగిరిరావు,కుక్కల రాజారావు,అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.

వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో జిల్లా ఎస్పీ

కాకినాడ,మార్చి 3 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా సాయుధ దళాల మొబిలైజేషన్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ను సోమవారం స్థానిక పెద్దాపురం ఫైరింగ్ రేంజ్ లో నిర్వహించారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్పీ అత్యాధునిక ఎకె-47, ఎస్సాఎం, ఎల్ ఆర్, ఎస్ ఎం-5 తదితర లాంగ్ రేంజ్ మరియు షార్ట్ రేంజ్ 9ఎంఎం పిస్టల్ ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.జిల్లాలో సాయుధ దళ అధికారులు, సిబ్బంది చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ పట్ల జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఏంజెవి భాస్కరరావు అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాస రావు, ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, ట్రైనీ డిఎస్పీ జీవన, ఆర్ఐ.ఏఆర్. నరసింహ మూర్తి, సాయుధ దళ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల భారాన్ని పెంచే బడ్జెట్

● ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి

గుంటూరు,మార్చి 3 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అప్పుల భారాన్ని ప్రజలపై మరింత మోపే విధంగా ఉందని నేటి ఆర్థిక స్థితిని ప్రతిబింబించే విధంగా ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 3వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో రాష్ట్ర బడ్జెట్ పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా 2000 వ సంవత్సరం వరకు 56 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వాలు అప్పులు చేస్తే, నేడు భాజాపా పాలనలో 200 లక్షల కోట్లకు రుణ భారం పెరిగిందని, ఆంధ్రప్రదేశ్ లో కూడా 2023 - 24 నాటికి 10 లక్షల కోట్ల అప్పులు ఉంటే నేడు కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే మరో లక్ష కోట్ల అప్పు చేసిందని, 2025 - 26 బడ్జెట్ లో మరో లక్ష కోట్లకు పైగా అప్పులు చేయడానికి సిద్ధమైందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి చేరుతున్న ప్రయోజనం శూన్యమని, కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం హామీలను అమలు చేయకుండా రాజధాని నిర్మాణానికి గ్రాంటులు ఇవ్వకుండా అప్పులు ఇప్పిస్తూ రుణ భారాన్ని పెంచుతుందన్నారు. మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షేక్ మస్తాన్ వలి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ప్రకటించిన నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి పేరుతో ప్రతి మహిళకు ప్రతినెల ఇస్తానన్న 1500 రూపాయలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, డ్వాక్రా మహిళలను వడ్డీ రహిత రుణాలకు నేటి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు జరగలేదన్నారు. రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చే శక్తి గల పోలవరం జాతీయ ప్రాజెక్టును బ్యారేజ్ గా మార్చారని, బడ్జెట్ లో 6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పోలవరానికి కేటాయించే బదులు కేంద్ర ప్రభుత్వం ను%ూ%డే గ్రాంట్ రూపంలో కూటమి ప్రభుత్వం రాబట్టాలన్నారు. బడ్జెట్ పుస్తకం రియల్ ఎస్టేట్ బ్రోచర్ గా రంగులతో మెరుస్తుందని, ప్రజల జీవితాలలో మంచి మార్పుకు దోహద పడేలా లేదన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ధరల స్థిరీకరణ నిధి కోసం కేవలం 300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర పొందలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి నెలా 5000 కోట్ల రూపాయలు అప్పులు తీర్చడానికి బడ్జెట్ లో కేటాయింపులు ఉంటే, మరోవైపు మరో లక్ష కోట్లు అప్పు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడటం మంచిది కాదన్నారు. గతంలో నీటిపారుదల ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్ లలో 10నుండి 15 శాతం కేటాయిస్తే నేడు కేవలం 3.5 శాతం మాత్రమే కేటాయించడం దురదృష్టకరమన్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు నీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 359 కోట్లు కేటాయించి రైతాంగాన్ని నిరాశ పరిచారన్నారు. బడ్జెట్ లో కేటాయింపులకు ఆచరణలో వాస్తవిక వ్యయానికి సంబంధం ఉండటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టీ. ధనుంజయ రెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

రహదారి పక్కన అనుమానాస్పద స్థితిలో మృతదేహం

పిఠాపురం,మార్చి 3 (వార్తాప్రభ) : గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామ పరిధిలోని జాతీయ రహదారి 216 ప్రక్కన గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.సోమవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకొన్న పిఠాపురం సిఐ శ్రీనివాస్ , సదరు మృతదేహం ఒక పురుషుడిదని, హత్య చేసి పడ వేసినట్లు ఉన్నదని కాకినాడ జిల్లా ఎస్పీకి సమాచారం ఇవ్వగా, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మృతదేహన్ని ఇంకా గుర్తించాల్సి ఉందని, గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉండచ్చని లేదా వేరే ప్రదేశంలో హత్య చేసి ఇక్కడ పడవేసి ఉండవచ్చని, దర్యాప్తులో పూర్తి విషయాలు తెలుస్తాయని తెలిపారు.ఈ కేసులో మృతిని గుర్తించి, నిందితులను అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కేసును చాలెంజ్ గా తీసుకుని దర్యాప్తు వేగవంతం చేయాలని పిఠాపురం సిఐ కు ఆదేశాలు జారీ చేశారు.అనుమానాస్పదంగా పడి ఉన్న మృతదేహం పురుషుడు, చేతికి రాగి కడియం ఉందని, వయసు సుమారు 30-40 మధ్య ఉండ వచ్చునని, ఎవరైనా తప్పిపోయిన లేదా కనిపించకపోయిన వ్యక్తుల ఉంటే, తగు సమాచారం కోసం ఈ క్రింది నంబర్లకు సంప్రదించాలన్నారు.పిఠాపురం సిఐ సెల్ నెంబర్: 9440796523. గొల్లప్రోలు ఎస్సై సెల్ నెంబర్: 9440900758. పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్:9494933233.జిల్లా ఎస్పీ వెంట కాకినాడ డి ఎస్పీ, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ, పిఠాపురం పట్టణ ఎస్సై మణికుమార్ ఉన్నారు.

విభిన్న ప్రతిభావంతులు బ్యాంకులోనికి వెళ్ళేది ఎలా..?

పిఠాపురం,మార్చి 3 (వార్తాప్రభ) : విభిన్న ప్రతిభావంతులకి సౌకర్యాలు కల్పించడంలో పలు బ్యాంకులు వెనుకంజలో ఉన్నాయనే చెప్పాలి.ఆయా బ్యాంకుల్లో ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యాలు లేకపోవడం వల్ల తాము లోనికి ఎలా వెళ్ళాలి అని వారు ఆవేదన చెందుతున్నారు.పిఠాపురం పట్టణంలోని ఒకటి,రెండు బ్యాంకులు తప్ప, దాదాపు అన్ని బ్యాంకులలోను ఇదే పరిస్థితి.విభిన్న ప్రతిభావంతులు బ్యాంకు మెట్లు దాటి లోపలకు వెళ్ళాలంటే, ఎవరొకరి సహాయాన్ని కోరాల్సి వస్తుంది.బ్యాంకులకు వచ్చే వినియోగదారులు ఎవరి పనిలో వారు హడావిడిగా ఉండడం సర్వ సాధారణం.అందులో ఎవరో ఒకరు స్పందిస్తే తప్ప, వీరికి ఆ మెట్లు దాటే భాగ్యం కలగడం లేదు.బ్యాంకులకు, ఏటీఎంలకు ర్యాంపు సౌకర్యం లేకపోవడం వల్ల అక్కడికి వచ్చే విభిన్న ప్రతిభావంతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని బ్యాంకులు, పై అంతస్తుల్లో ఉండడం, వాటికి ఎటువంటి లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో వాటి వద్దకు చేరుకోవడం వీరికి పెద్ద సవాలుగా మారుతుంది.వీల్ చైర్ సౌకర్యం అసలు ఆ బ్యాంకులు దగ్గర ఉందా అనే సందేహం కూడా పలువురిలో కలుగుతుంది.మరీ ముఖ్యంగా ఈ సమస్య పట్టణంలోని స్థానిక, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్, తదితర బ్యాంకులలో ఉంది.ఇప్పటికైనా ఆర్బిఐ గైడ్ లైన్స్ ప్రకారం, విభిన్న ప్రతిభావంతుల రాకపోకలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా బ్యాంకుల ముందు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం,ఏర్పాటు చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

నాగన్న చెరువు గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం....

కృత్తివెన్ను,మార్చి 3 (వార్తాప్రభ) : బంటుమిల్లి మండలం నాగన్న చెరువు గ్రామంలో గ్రామ సర్పంచ్ టి.అరుణ కుమారి ఆధ్వర్యంలో భీమవరానికి చెందిన విష్ణు డెంటల్ కాలేజ్ హాస్పిటల్ వారిచే ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో దంత పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కె.వి చైతన్య రామ్ మరియు దంత వైద్య బృందం సేవలు అందించడం జరిగింది. ఈ వైద్య శిబిర కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

టైలర్ వృత్తిదారులకు ఆర్థిక చేయూతనివ్వాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి)కొత్తగూడెం : కార్పొరేట్ సంస్థలు, మాల్స్ ఏర్పాటుతో నష్టపోయి ఉపాధి కోల్పోతున్న టైలర్ వృత్తి దారులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామవరం పంజాబ్ గడ్డ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జమలయ్య పాల్గొని మాట్లాడుతూ అనాదిగా టైలర్ వృత్తిపై ఆదారిపడి జీవిస్తున్న కుటుంబాలు రెడీమేడ్ వస్త్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు పాఠశాలలు, కళాశాలల, వసతి గృహాల విద్యార్థుల యూనిఫారంను టైలర్లకు అప్పగించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా పైకం చెల్లించాలని, వీరు ఆర్థికంగా స్థిరపడేందుకు సిఏం స్వయం సహాయక నిధి నుంచి ఒక్కో కుటుంబాలని రూ.5 లక్షల వడ్డీలేని ఋణం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో టైలర్లు ఎన్ నాగేశ్వరరావు, రమేష, కొండ శ్రీనివాసు, సురేష్, సాయి, స్నేహ, రమా, సోనీ, కావ్య, కమల తదితరులు పాల్గొన్నారు.

టెండర్ మూడు కోట్లు..పోటీదారులు ముగ్గురేనా

భద్రాద్రి కొత్తగూడెం మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియాలోని లైన్ మెయింటెనెన్స్ సంబంధించిన మూడు కోట్ల రూపాయల టెండర్ గత నెల 4వ తేదీన నోటిఫికేషన్ సేల్స్ అండ్ పర్చేస్ డిపార్ట్మెంట్ నుండి విడుదల చేశారు. గడిచిన నెల 24న టెండర్ తేది ముగుస్తుందని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 40 మంది కాంట్రాక్టర్లు ఉండగా ఈ టెండర్ ప్రక్రియలో ముగ్గురు మాత్రమే పాల్గొనడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసిందీ. ఇతర ప్రాంతాల నుండి టెండర్ కోసం వచ్చిన కాంట్రాక్టర్లు ఓ జట్టుగా ఏర్పడి ముగ్గురు మాత్రమే పాల్గొనే విధంగా చేశారని ఆరోపణలు ఉన్నాయి. సింగరేణి అధికారులు ఈ టెండర్ కు సంబంధించిన విధి,విధానాలను పునరాలోచన చేసి టెండర్ దఖాల ఛేసె ప్రక్రియలో జరిగిన ఒప్పందాలను వెలుగులోకి తేవాలని కొంతమంది మాటగా వినిపిస్తుంది

విశాల్ గౌడ్ ఘన సత్కారం

సన్మానించిన మహారాష్ట్ర గౌడ కుల సమాజ్ సేవా సంఘ్, విదర్భ గౌడ కుల సమాజ సేవ మండలి

కుత్బుల్లాపూర్ మార్చి 3 (వార్తాప్రభ) : హైదరాబాద్ లో గత15

సంవత్సరాల నుండి పేద ప్రజలకు విశిష్ట సేవలను అందించినందుకు కె.పి.విశాల్ గౌడ్ కు ఇంటర్నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డ్ లండన్ (యూకే)తో పురస్కరిచ్చినందుకు, మహారాష్ట్ర గౌడ కుల సమాజ్ సేవా సంఘ్, విదర్భ గౌడ కుల సమాజ సేవ మండలి వారు నాగపూర్ పట్టణంలో మహారాష్ట్రలోని 36 జిల్లాల నుంచి విచ్చేసిన సుమారు 2000 మంది గౌడ కులస్తుల సమక్షంలో కె.పి.విశాల్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉంటానని, గతంలో లాగానే సమాజసేవకు ముందుంటానని, నిరుపేదలకు కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు,కంటి అద్దాలను అందించడం జరిగిందన్నారు, కరోనా సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు, నీటి ఎద్దడితో అలమటిస్తున్న పలు బస్తీల, కాలనీల ప్రజలకు నీటి బోర్ లను వేయించి, నీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిలివర్ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు నిరంజన్ గౌడ్, చీఫ్ సెక్రటరీ మల్లేశం గౌడ్, నాంలివార్ ట్రెజరర్ కృష్ణ గౌడ్, నాగపూర్ గౌడ సంఘ సంఘ అధ్యక్షులు వినోద్ కోయడ్వార్, హోల్ గిల్ వార్ అడిషనల్ సెక్రెటరీ కైలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ మార్చి 3 (వార్తాప్రభ ప్రతినిధి) సోమవారం రోజు పట్టణంలోని తనీషా గార్డెన్ లో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంబడి మధు కుమారుడు ఎంబడి విష్ణు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.ఆయన వెంట మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల,రంజిత్ రెడ్డి,రెండ్ల కొత్తపెల్లి అడేళ్లు,ఆదిత్య (బబ్లు) తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించడము గౌరవించడము - అందరి సామజిక బాధ్యత. - "అనురాగ్" డాక్టర్ రామ్

కాప్రా,మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) యెల్లారెడ్డి గూడలో కల "అనురాగ్" మానసిక దివ్యాంగుల పాఠశాల నందు పేద ఒంటరి వృద్ధ మహిళలకు మద్దతుగా ఒక ప్రత్యేక ఆదరణ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమము అనురాగ్ ఆవరణలో ఉదయం 11.00 గం. లకు ప్రారంభించారు. ముందుగా అనురాగ్ వ్యవస్థాపకులైన డా. రామ్ మరియు బిందు విచ్చేసిన మహిళలను సాదరంగా ఆహ్వానించారు .తదుపరి ప్రార్థనాగీతముతో కార్యక్రమమును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాప్రా పరిసర ప్రాంతాలైన నెరెడ్ మెట్, మల్కాజిగిరి, వాజపేయి నగర్, బి.జె.ఆర్. నగర్, వినాయక్ నగర్ ల నుండి సుమారు 100 మందికి పైగా వృద్ధ పేద మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాడా. రామ్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్నీ దిగ్విజయముగా నిర్వహించడానికి ఉత్సాహంగా పాల్గొంటున్న వృద్ధ మహిళలకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. నేటి సమాజములో విచ్చినమయిన కుటుంబ వ్యవస్థల వలన వృద్దులు అనేక సామాజిక మరియు మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని అందులో మరి ముఖ్యముగా ఒంటరి స్త్రీ మూర్తులు మానసికముగా క్షోభలుకు గురిఅవుతారని , వారిలో ధైర్యమును నెలకొల్పడానికి ప్రతి సంవత్సరము మూడు కార్యక్రమములను చేపడుతామని వివరించారు .ఇటువంటి కార్యక్రమములు ముందు ముందు కూడా మీ అందరి సహకారము మరియు దైవ కృప ఉంటే చేయగలమని "అనురాగ్" డైరెక్టర్ బిందు తెలిపారు. విచ్చేసిన పేద వృద్ధులకు డా.రామ్, శ్రీమతి బిందు, డా. మౌనీష్ మరియు పిట్టు జనార్దన్ లు నూతన వస్త్రాలను మరియు చీరలను అందచేశారు.ఈ కార్యక్రమములో డి.ఎస్.పి డా. సూర్య చంద్ర రావు పదవీ విరమణ సందర్భముగా శాలువాను కప్పి జ్ఞాపికతో సత్కరించారు మరియు ఈ కార్యక్రమములో పృథ్వీ, హోస్ లు మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు పాల్గొన్నారు. అనంతరము మధ్యాహ్నము 1.00 గం. లకు ప్రత్యేక పోషకాలతో కూడిన విందు భోజనమును ఏర్పాటుచేశారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) కలెక్టరేట్, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ విద్యాచందన మరియు పంచాయతీ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీ రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అశ్వరావుపేట మున్సిపాలిటీగా రూపాంతరం చెందినందున మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కావలసిన



లాగిన్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలిపారు అవసరమైన చోట అదనపు లాగిన్ల ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

యువ స్వరాలకు వేదికగా గోదావరిఖని డిగ్రీ కాలేజీ!!

● పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు నోడల్ కాలేజీగా ఎంపిక● "విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్"తో ప్రజాస్వామ్య మూలాలు బలోపేతం● ఉత్సాహవంతులు 9వ తేదీ లోపు సంప్రదించండి ● ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 3 (వార్తాప్రభ ప్రతినిధి)యువ స్వరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదిక కాబోతున్నట్లు.... ఆ కోవలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా స్థాయి విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్ నిర్వహించడానికి నోడల్ కాలేజీగా కేంద్ర యువజన సర్వీసెస్ ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా. ఈ సందర్భంగా ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఎంపిక చేయడం పట్ల శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సాహవంతులు మార్చి 9 వరకు కొనసాగుతున్న రిజిస్ట్రేషన్లను మై భారత్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలో 18-25 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులు అని, వారు తమ దరఖాస్తుతో పాటు ఒక నిమిషం నిడివి గల వీడియోను సమర్పించాలి అని తెలిపారు. "విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్"తో ప్రజాస్వామ్య మూలాలు బలోపేతం చేయడంలో కీలక పాత్ర వహిస్తుంది అని, కేంద్ర ప్రభుత్వ ఆలోచన అభినందనీయమని

పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం కళాశాలలో డాక్టర్ ఎం.నరేష్ (8341999701), డాక్టర్ కిరణ్మయి (7386862488) లను సంప్రదించాలని తెలిపారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం!!

● విద్యార్థులు సెల్ ఫోన్ "ప్రాపర్"గా యూజ్ చేయాలి ● 6303923700 నెంబరుకి సమస్యలపై ఫిర్యాదు చేయండి ● స్టూడెంట్స్ ఫోకస్ లైఫ్ టార్గెట్ పైనే ఉండాలి ● గోదావరిఖని షీ టీం సభ్యులు స్నేహలత

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 3 (వార్తాప్రభ ప్రతినిధి)మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని గోదావరిఖని షీ టీం సభ్యులు స్నేహలత అన్నారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. స్టూడెంట్స్ ఫోకస్ లైఫ్ టార్గెట్ పైనే ఉండాలి అని సూచించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ సేవలు వినియోగించుకోవాలని, విద్యార్థినులు ఈవ్టీజింగ్కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, ప్రతీ మహిళ, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం నంబరు 6303923700కు కాల్ చేయాలని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్ "ప్రాపర్"గా యూజ్ చేయాలి అని, అనవసర లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్

1930, అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మౌనిక, సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఉండి చోరీ

దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి మార్చి 3(వార్తా ప్రభ) స్థానిక మండలందాట్ల గ్రామం లో పెద్దమ్మ తల్లి, గంగాదేవి తల్లి గుడిలలో హుండీలు చోరీకి గురైనట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి దాట్ల గ్రామంలో ఉండబడిన పెద్దమ్మ తల్లి గంగ దేవి తల్లి గుడిలో ఆదివారం రాత్రి, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఉండిని పగలగొట్టిరెండు హుండీ లలో కలిపి నగదు సుమారు 20000/- దొంగిలించారని ఆయన తెలిపారు. దాట్ల గ్రామానికి చెందినపంజా బిక్షం యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరిచి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

కేయూ దూరవిద్య అడ్మిషన్స్ ఈనెల 25 వరకు!!

డైరెక్టర్ సురేష్ లాల్

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 3 (వార్తాప్రభ ప్రతినిధి)కేయూ దూరవిద్య అడ్మిషన్స్ ఈనెల 25 వరకు ఆన్ లైన్ , ఆఫ్ లైన్ ద్వారా డిగ్రీ, పీజీ, డిప్లమా, లైబ్రరీ సైన్స్, మాస్టర్ ఆఫ్ జెర్నలిజం, హెచ్ఆర్ఎం, సైకాలజీ ఇన్ డిప్లమా, డిప్లమా ఇన్ కంప్యూటర్స్, యోగ తదితర సబ్జెక్టులలో దరాఖాస్తులు పొందవచ్చు అని తెలిపారు కాకతీయ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ బి.సురేష్ లాల్. ఇతర వివరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో లేదా 8341385000 నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత చురుకుగా పని చేయగలం

వైభవోపేతంగా "5 కె రన్ అండ్ ఫన్" కార్యక్రమం

శేరిలింగంపల్లి,మార్చి 3 (వార్తాప్రభ):మాదాపూర్ డివిజన్ మాతృశ్రీ నగర్ లో నిర్వహించిన 5కే రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో జె.కే ఇన్ఫ్రా ఎలైట్ ఫ్లైమెన్ పట్టాభిరాం ఆహ్వానం మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి రామ్మోహనరావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కంటోన్మెంట్ ఎమ్మెల్యే,అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని , రోజు మనం ఒక గంట రన్నింగ్ లేదా వ్యాయామం చేయడానికి కేటాయించాలని కోరారు.మనం ఎంత ఆరోగ్యం గా ఉంటే అంత చురుకుగా పని చేయగలమని , ఈ కార్యక్రమం గత 4 నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కాలనీ వాసులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటోన్మెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు,కోటేశ్వర రావు,గుండె గణేష్ ముదిరాజ్,వేణుగోపాల్ రెడ్డి,శ్రీను,విజయేందర్,కిరణ్, ప్రసాద్,కాలనీ వాసులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది ఃకూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చి 3 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందాన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందాన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

ఆర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్

ఆదిలాబాద్ మార్చి 3 (వార్తాప్రభ) ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి వివిధ మండలాల నుంచి వచ్చిన- అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పై ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలు 64 వచ్చాయని తెలిపారు. -మున్సిపల్,పంచాయితి,విద్యా, వైద్యం,ఇరిగేషన్ ,రెవెన్యు,తదితర శాఖలకు సంబంధించిన అర్జీలు స్వీకరించి,సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.

టైలర్ వృత్తిదారులకు ఆర్థిక చేయూతనివ్వాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి)కొత్తగూడెం : కార్పొరేట్ సంస్థలు, మాల్స్ ఏర్పాటుతో నష్టపోయి ఉపాధి కోల్పోతున్న టైలర్ వృత్తి దారులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామవరం పంజాబ్ గడ్డ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జమలయ్య పాల్గొని మాట్లాడుతూ అనాదిగా టైలర్ వృత్తిపై ఆదారిపడి జీవిస్తున్న కుటుంబాలు రెడీమేడ్ వస్త్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు పాఠశాలలు, కళాశాలల, వసతి గృహాల విద్యార్థుల యూనిఫారంను టైలర్లకు అప్పగించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా పైకం చెల్లించాలని, వీరు ఆర్థికంగా స్థిరపడేందుకు సిఏం స్వయం సహాయక నిధి నుంచి ఒక్కో కుటుంబాలని రూ.5 లక్షల వడ్డీలేని ఋణం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో టైలర్లు ఎన్ నాగేశ్వరరావు, రమేష, కొండ శ్రీనివాసు, సురేష్, సాయి, స్నేహ, రమా, సోనీ, కావ్య, కమల తదితరులు పాల్గొన్నారు.

టెండర్ మూడు కోట్లు..పోటీదారులు ముగ్గురేనా

భద్రాద్రి కొత్తగూడెం మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియాలోని లైన్ మెయింటెనెన్స్ సంబంధించిన మూడు కోట్ల రూపాయల టెండర్ గత నెల 4వ తేదీన నోటిఫికేషన్ సేల్స్ అండ్ పర్చేస్ డిపార్ట్మెంట్ నుండి విడుదల చేశారు. గడిచిన నెల 24న టెండర్ తేది ముగుస్తుందని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 40 మంది కాంట్రాక్టర్లు ఉండగా ఈ టెండర్ ప్రక్రియలో ముగ్గురు మాత్రమే పాల్గొనడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసిందీ. ఇతర ప్రాంతాల నుండి టెండర్ కోసం వచ్చిన కాంట్రాక్టర్లు ఓ జట్టుగా ఏర్పడి ముగ్గురు మాత్రమే పాల్గొనే విధంగా చేశారని ఆరోపణలు ఉన్నాయి. సింగరేణి అధికారులు ఈ టెండర్ కు సంబంధించిన విధి,విధానాలను పునరాలోచన చేసి టెండర్ దఖాల ఛేసె ప్రక్రియలో జరిగిన ఒప్పందాలను వెలుగులోకి తేవాలని కొంతమంది మాటగా వినిపిస్తుంది

విశాల్ గౌడ్ ఘన సత్కారం

సన్మానించిన మహారాష్ట్ర గౌడ కుల సమాజ్ సేవా సంఘ్, విదర్భ గౌడ కుల సమాజ సేవ మండలి

కుత్బుల్లాపూర్ మార్చి 3 (వార్తాప్రభ) : హైదరాబాద్ లో గత15

సంవత్సరాల నుండి పేద ప్రజలకు విశిష్ట సేవలను అందించినందుకు కె.పి.విశాల్ గౌడ్ కు ఇంటర్నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డ్ లండన్ (యూకే)తో పురస్కరిచ్చినందుకు, మహారాష్ట్ర గౌడ కుల సమాజ్ సేవా సంఘ్, విదర్భ గౌడ కుల సమాజ సేవ మండలి వారు నాగపూర్ పట్టణంలో మహారాష్ట్రలోని 36 జిల్లాల నుంచి విచ్చేసిన సుమారు 2000 మంది గౌడ కులస్తుల సమక్షంలో కె.పి.విశాల్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉంటానని, గతంలో లాగానే సమాజసేవకు ముందుంటానని, నిరుపేదలకు కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు,కంటి అద్దాలను అందించడం జరిగిందన్నారు, కరోనా సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు, నీటి ఎద్దడితో అలమటిస్తున్న పలు బస్తీల, కాలనీల ప్రజలకు నీటి బోర్ లను వేయించి, నీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిలివర్ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు నిరంజన్ గౌడ్, చీఫ్ సెక్రటరీ మల్లేశం గౌడ్, నాం లివార్ ట్రెజరర్ కృష్ణ గౌడ్, నాగపూర్ గౌడ సంఘ సంఘ అధ్యక్షులు వినోద్ కోయడ్వార్, హోల్ గిల్ వార్ అడిషనల్ సెక్రెటరీ కైలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ (నేటి మనదేశమ్ ప్రతినిధి): సోమవారం రోజు పట్టణంలోని తనీషా గార్డెన్ లో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంబడి మధు కుమారుడు ఎంబడి విష్ణు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.ఆయన వెంట మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల,రంజిత్ రెడ్డి,రెండ్ల కొత్తపెల్లి అడేళ్లు,ఆదిత్య (బబ్లు) తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించడము గౌరవించడము - అందరి సామజిక బాధ్యత. - "అనురాగ్" డాక్టర్ రామ్

కాప్రా,మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) యెల్లారెడ్డి గూడలో కల "అనురాగ్" మానసిక దివ్యాంగుల పాఠశాల నందు పేద ఒంటరి వృద్ధ మహిళలకు మద్దతుగా ఒక ప్రత్యేక ఆదరణ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమము అనురాగ్ ఆవరణలో ఉదయం 11.00 గం. లకు ప్రారంభించారు. ముందుగా అనురాగ్ వ్యవస్థాపకులైన డా. రామ్ మరియు బిందు విచ్చేసిన మహిళలను సాదరంగా ఆహ్వానించారు .తదుపరి ప్రార్థనాగీతముతో కార్యక్రమమును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాప్రా పరిసర ప్రాంతాలైన నెరెడ్ మెట్, మల్కాజిగిరి, వాజపేయి నగర్, బి.జె.ఆర్. నగర్, వినాయక్ నగర్ ల నుండి సుమారు 100 మందికి పైగా వృద్ధ పేద మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాడా. రామ్ మాట్లాడుతూ గత కొద్దీ సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్నీ దిగ్విజయముగా నిర్వహించడానికి ఉత్సాహంగా పాల్గొంటున్న వృద్ధ మహిళలకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. నేటి సమాజములో విచ్చినమయిన కుటుంబ వ్యవస్థల వలన వృద్దులు అనేక సామాజిక మరియు మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని అందులో మరి ముఖ్యముగా ఒంటరి స్త్రీ మూర్తులు మానసికముగా క్షోభలుకు గురిఅవుతారని , వారిలో ధైర్యమును నెలకొల్పడానికి ప్రతి సంవత్సరము మూడు కార్యక్రమములను చేపడుతామని వివరించారు .ఇటువంటి కార్యక్రమములు ముందు ముందు కూడా మీ అందరి సహకారము మరియు దైవ కృప ఉంటే చేయగలమని "అనురాగ్" డైరెక్టర్ బిందు తెలిపారు. విచ్చేసిన పేద వృద్ధులకు డా.రామ్, శ్రీమతి బిందు, డా. మౌనీష్ మరియు పిట్టు జనార్దన్ లు నూతన వస్త్రాలను మరియు చీరలను అందచేశారు.ఈ కార్యక్రమములో డి.ఎస్.పి డా. సూర్య చంద్ర రావు పదవీ విరమణ సందర్భముగా శాలువాను కప్పి జ్ఞాపికతో సత్కరించారు మరియు ఈ కార్యక్రమములో పృథ్వీ, హోస్ లు మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు పాల్గొన్నారు. అనంతరము మధ్యాహ్నము 1.00 గం. లకు ప్రత్యేక పోషకాలతో కూడిన విందు భోజనమును ఏర్పాటుచేశారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) కలెక్టరేట్, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ విద్యాచందన మరియు పంచాయతీ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీ రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అశ్వరావుపేట మున్సిపాలిటీగా రూపాంతరం చెందినందున మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కావలసిన



లాగిన్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలిపారు అవసరమైన చోట అదనపు లాగిన్ల ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

యువ స్వరాలకు వేదికగా గోదావరిఖని డిగ్రీ కాలేజ్!!

● పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు నోడల్ కాలేజీగా ఎంపిక● "విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్"తో ప్రజాస్వామ్య మూలాలు బలోపేతం● ఉత్సాహవంతులు 9వ తేదీ లోపు సంప్రదించండి ● ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 3 (వార్తాప్రభ ప్రతినిధి)యువ స్వరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదిక కాబోతున్నట్లు.... ఆ కోవలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా స్థాయి విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్ నిర్వహించడానికి నోడల్ కాలేజీగా కేంద్ర యువజన సర్వీసెస్ ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా. ఈ సందర్భంగా ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఎంపిక చేయడం పట్ల శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సాహవంతులు మార్చి 9 వరకు కొనసాగుతున్న రిజిస్ట్రేషన్లను మై భారత్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలో 18-25 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులు అని, వారు తమ దరఖాస్తుతో పాటు ఒక నిమిషం నిడివి గల వీడియోను సమర్పించాలి అని తెలిపారు. "విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్"తో ప్రజాస్వామ్య మూలాలు బలోపేతం చేయడంలో కీలక పాత్ర వహిస్తుంది అని, కేంద్ర ప్రభుత్వ ఆలోచన అభినందనీయమని

పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం కళాశాలలో డాక్టర్ ఎం.నరేష్ (8341999701), డాక్టర్ కిరణ్మయి (7386862488) లను సంప్రదించాలని తెలిపారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం!!

● విద్యార్థులు సెల్ ఫోన్ "ప్రాపర్"గా యూజ్ చేయాలి ● 6303923700 నెంబరుకి సమస్యలపై ఫిర్యాదు చేయండి ● స్టూడెంట్స్ ఫోకస్ లైఫ్ టార్గెట్ పైనే ఉండాలి ● గోదావరిఖని షీ టీం సభ్యులు స్నేహలత

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 3 (వార్తాప్రభ ప్రతినిధి)మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని గోదావరిఖని షీ టీం సభ్యులు స్నేహలత అన్నారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. స్టూడెంట్స్ ఫోకస్ లైఫ్ టార్గెట్ పైనే ఉండాలి అని సూచించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ సేవలు వినియోగించుకోవాలని, విద్యార్థినులు ఈవ్టీజింగ్కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, ప్రతీ మహిళ, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం నంబరు 6303923700కు కాల్ చేయాలని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్ "ప్రాపర్"గా యూజ్ చేయాలి అని, అనవసర లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్

1930, అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మౌనిక, సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఉండి చోరీ

దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి మార్చి 3(వార్తా ప్రభ) స్థానిక మండలందాట్ల గ్రామం లో పెద్దమ్మ తల్లి, గంగాదేవి తల్లి గుడిలలో హుండీలు చోరీకి గురైనట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి దాట్ల గ్రామంలో ఉండబడిన పెద్దమ్మ తల్లి గంగ దేవి తల్లి గుడిలో ఆదివారం రాత్రి, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఉండిని పగలగొట్టిరెండు హుండీ లలో కలిపి నగదు సుమారు 20000/- దొంగిలించారని ఆయన తెలిపారు. దాట్ల గ్రామానికి చెందినపంజా బిక్షం యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరిచి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

కేయూ దూరవిద్య అడ్మిషన్స్ ఈనెల 25 వరకు!!

డైరెక్టర్ సురేష్ లాల్

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 3 (వార్తాప్రభ ప్రతినిధి)కేయూ దూరవిద్య అడ్మిషన్స్ ఈనెల 25 వరకు ఆన్ లైన్ , ఆఫ్ లైన్ ద్వారా డిగ్రీ, పీజీ, డిప్లమా, లైబ్రరీ సైన్స్, మాస్టర్ ఆఫ్ జెర్నలిజం, హెచ్ఆర్ఎం, సైకాలజీ ఇన్ డిప్లమా, డిప్లమా ఇన్ కంప్యూటర్స్, యోగ తదితర సబ్జెక్టులలో దరాఖాస్తులు పొందవచ్చు అని తెలిపారు కాకతీయ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ బి.సురేష్ లాల్. ఇతర వివరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో లేదా 8341385000 నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత చురుకుగా పని చేయగలం

వైభవోపేతంగా "5 కె రన్ అండ్ ఫన్" కార్యక్రమం

శేరిలింగంపల్లి,మార్చి 3 (వార్తాప్రభ):మాదాపూర్ డివిజన్ మాతృశ్రీ నగర్ లో నిర్వహించిన 5కే రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో జె.కే ఇన్ఫ్రా ఎలైట్ ఫ్లైమెన్ పట్టాభిరాం ఆహ్వానం మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి రామ్మోహనరావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కంటోన్మెంట్ ఎమ్మెల్యే,అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని , రోజు మనం ఒక గంట రన్నింగ్ లేదా వ్యాయామం చేయడానికి కేటాయించాలని కోరారు.మనం ఎంత ఆరోగ్యం గా ఉంటే అంత చురుకుగా పని చేయగలమని , ఈ కార్యక్రమం గత 4 నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కాలనీ వాసులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటోన్మెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు,కోటేశ్వర రావు,గుండె గణేష్ ముదిరాజ్,వేణుగోపాల్ రెడ్డి,శ్రీను,విజయేందర్,కిరణ్, ప్రసాద్,కాలనీ వాసులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది ఃకూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చి 3 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందాన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందాన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

ఆర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్

ఆదిలాబాద్ మార్చి 3 (వార్తాప్రభ) ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి వివిధ మండలాల నుంచి వచ్చిన- అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పై ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలు 64 వచ్చాయని తెలిపారు. -మున్సిపల్,పంచాయితి,విద్యా, వైద్యం,ఇరిగేషన్ ,రెవెన్యు,తదితర శాఖలకు సంబంధించిన అర్జీలు స్వీకరించి,సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.

ఎడిటోరియల్

మండలిలో రుషికొండ... ఢీ అంటే రెడీ!

శాసనమండలిలోనే బడ్జెట్ సమావేశాలు రాజకీయ రచ్చను రేపుతున్నాయి. మండలిలో వైసీపీ తరఫున లీడర్ ఆఫ్ అపోజిషన్ గా సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉన్నారు. ఆయన అధికార టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని తనదైన అనుభవంతో ఇరుకున పెడుతున్నారు. ఇదిలా ఉంటే సోమవారం జరిగిన మండలి సమావేశంలో విశాఖ రుషికొండ భవనాల వ్యవహారం మీద అధికార విపక్షాల మధ్య మాటల మంటలే చెలరేగాయి. ఏపీలో అమరావతి రాజధాని ప్రాంతంలో తాత్కాలిక భవనాలకు పెద్ద ఎత్తున ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేశారని వైసీపీ ఎమ్మెల్సీలు విపర్శించారు. దాంతో అధికార కూటమి నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది విశాఖలో రుషికొండ భవనాలకు ప్రజా ధనం దుర్వినియోగం చేయలేదా అని కూటమి పక్షం నుంచి విమర్శలు వచ్చాయి. దానికి బొత్స బదులిస్తూ రుషికొండ భవనాల విషయంలో అవినీతి జరిగింది అన్నది కనుక ఉంటే సమగ్రమైన విచారణ జరిపించాలని సవాల్ చేశారు. తప్పు ఎవరు చేసినా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని ఆయన కోరారు. అంతే తప్ప రుషికొండ మీద అవినీతి అని చెప్పడం బురద జల్లి పోవడమేంటి అని ఆయన నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భవనంగా దానిని నిర్మించామని కూటమి ప్రభుత్వం దానిని వాడుకోలేకపోతోందని బొత్స ఎద్దేవా చేశారు. రుషికొండ మీద పర్యావరణం దెబ్బ అని అంటున్నారని అంతకు ముందు అక్కడ టూరిజం వారి హరితా భవనాలు కట్టించలేదా అని ప్రశ్నించారు. రుషికొండ భవనాలను నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించారని ఆయన ప్రశ్నించారు. దానికి మంత్రి అచ్చెన్నాయుడు బదులిస్తూ రుషికొండ భవనాలకు చెల్లింపు కాదని అదే కాంట్రాక్టర్ వేరే పనులు చేసినందున వాటికి మాత్రమే వంద కోట్లు చెల్లించామని చెప్పారు. తమది కక్ష సాధింపు ప్రభుత్వం కాదని అందుకే వైసీపీ హయాంలో నిర్మాణాలు చేసినా బిల్లులు చెల్లించామని అన్నారు. ఇదిలా ఉంటే అమరావతి సచివాలయం ఇతర భవనాలు తాత్కాలికమైనవి అని వాటి కోసం అప్పట్లో 10 లక్షల కోట్ల రూపాయలు చెల్లించి కట్టడం ప్రజా ధనం వృధా కాదా అని బొత్స ప్రశ్నించారు. తాత్కాలిక భవనాలు అని ఎవరు చెప్పారని కూటమి సభ్యులు నిలదీశారు. ఈ రోజున కూటమి ప్రభుత్వం శాశ్వత భవనాలు వేరే చోట టెండర్లు పిలిచినపుడు ఇవి తాత్కాలికమైనవి అవుతాయి కదా మీరే అంతా చేస్తూ చెబుతూ మమ్మల్ని అంటారేమిటి అని బొత్స అన్నారు. ఈ భవనాలూ ఉంటాయి ఆ భవనాలూ ఉంటాయి. రెండూ ప్రభుత్వానివే రెండూ శాశ్వతమైనవే అని కూటమి నుంచి మంత్రులు బదులిచారు. పెద్ద ఇల్లు చిన్న ఇల్లు మాదిరిగా ఇన్ని కట్టడాలూ ఇన్ని భవనాలూ అవసరమా అని బొత్స నిలదీశారు. ఈ విధంగా ప్రభుత్వం ప్రజల సొమ్ము విచ్చలవిడిగా ఖర్చు చేయడం భావ్యమా అని కూడా ప్రశ్నించారు. మరి ప్రజా వేదిక ప్రజల సొమ్ముతో కట్టినదే కదా దానిని ఎందుకు కూల్చారు అని టీడీపీ ఎమ్మెల్సీ అనూరాధ విపక్ష వైసీపీని ప్రశ్నించారు. ఇలా సభలో బడ్జెట్ మీద చర్చ కంటే ఇతర అంశాలు రాజకీయ ప్రస్తావనలు సవాళ్ళూ ప్రతిసవాళ్ళ మీదనే చర్చ సాగడం విశేషం. మరో వైపు చూస్తే సభ నుంచి బయటకు వచ్చిన బొత్స మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమాధానాలు చెప్పలేక మండలిలో కుప్పిగంతులు వేసిందని విమర్శించారు. అవినీతి చేశామని వైసీపీ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారని దేని విషయంలో అవినీతి జరిగిందో విచారణ జరిపించడంలో ఎందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు వెనకంజ వేస్తున్నారని ప్రశ్నించారు. తాము ప్రజల పక్షంగా ఉంటామని సభలో కూటమి సర్కార్ విధానాలను ఎండగడతామని స్పష్టం చేశారు. చట్ట సభలను రాజకీయాల కోసం కూటమి ప్రభుత్వ పెద్ద వినియోగించుకోవాలని చూస్తే తాము వారిని నిలువరిస్తామని ఆయన అన్నారు.

కంకిపాడు ఎస్.బి.ఐ లో మెగా రుణమేళా

కంకిపాడు ఫిబ్రవరి 2 (వార్తా ప్రభ, ప్రతినిధి)మండల కేంద్రమైన కంకిపాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయం నందు విజయవాడ నార్త్ జోన్ రీజినల్ మేనేజర్ ఆర్. రాఘవరావు ఆదేశాలు మేరకు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఏ వి వి ఎస్ ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొని వారి ఆస్తులకు, వ్యాపారానికి, విద్యకు సంబంధించిన లోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ ఆర్ రాఘవరావు మాట్లాడుతూ మా బ్యాంకు ఖాతాదారుల, అభివృద్ధి, సంక్షేమం కాంక్షించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణమేల నిర్వహిస్తున్నట్లు వివరించారు. తక్కువ వడ్డీతో ప్రాసెసింగ్ ఫీజులు మినహాయింపు ఇచ్చి తక్కువ కాలువలు రుణాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ రుణమేలను ఖాతాదారులు సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఆఫీస్ మరియు కంకిపాడు బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

పంతులమ్మ పలుకులు

కన్నవారి ఆశలు
నెరవేర్చే పిల్లలు
పుడమిలోన ధన్యులు
బ్రతుకంతా శుభములు
గురుదేవుల పలుకులు
స్వీకరించు శిష్యులు
ఎదుగుతారు బ్రతుకున
వెలుగుతారు జగమున
పెద్దల హెచ్చరికలు
సరైన జాగ్రత్తలు
తీసుకున్న వ్యక్తులు
అవుతారోయ్! శక్తులు
ఆలోచన ముఖ్యము
ఆచరణ అపసరము
శ్రమించు తత్వమున్న
సుఖమయము జీవితము

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు

ఖాళీ అవుతున్న రెండు యాదవ ఏం.ఎల్. సి. స్థానాలు యాదవులకే కేటాయించాలి

-కుర్రా శ్రీనివాస్ యాదవ్ డిమాండ్

విజయవాడ,మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి)ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో శాసన మండలి కి ఎంఎల్ఏ కోటా నుంచి ఎన్నికయ్యే ఎమ్మెల్సీ స్థానాలు మార్చి నెలలో 5 ఖాళీ అవుతున్నావని, అందులో ఇద్దరు యాదవ ఏం.ఎల్. సి.లున్నారు. ఎమ్మెల్సీలుగా ఉన్న సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి లు యాదవులు. ఇటీవల ఎన్నికలలో కూటమి ప్రభుత్వం సంచలన విజయం కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవ సంఘీయులు విశేష కృషి చేశారని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. ఈ రెండు స్థానాలు తెలుగుదేశం పార్టీ తిరిగి యాదవులకే కేటాయించాలని శ్రీనివాస్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన యాదవ జాతికి జనాభా దామాషా ప్రకారం ఎంఎల్ఏ సీట్లు దక్కలేదనీ,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఆ పార్టీ జండాలు మోస్తూ నిజాయితీగా ఓట్లు వేస్తున్న ఏకైక జాతి యాదవ జాతి అని వారు పేర్కొన్నారు. ఖాళీ అవుతున్న ఇద్దరు యాదవ స్థానాలను గత ఎన్నికలలో టిడిపి విజయానికి కృషి చేసిన యాదవ సంఘీయులైన యాదవులకు కేటాయించాలని వారు డిమాండ్ వారు డిమాండ్ చేశారు.

మహిళలను వంచించిన కూటమి ప్రభుత్వ బడ్జెట్

● మహశక్తి పథకానికి నిధులేవి..? ● ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ

విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్డీయే కూటమి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ మహిళలందరినీ వంచిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం దాసరి భవన్ వద్ద ఏపీ మహిళా సమాఖ్య విజయవాడ నగర అధ్యక్షులు ఓర్సు భారతి అధ్యక్షతన జరిగిన శాఖ కౌన్సిల్ సమావేశంలో దుర్గాంబ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళలకు అనేక ఆకర్షితమైన వాగ్దానాలు ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గతవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీరు గమనిస్తే వాగ్దానాలు అమలును విస్మరించారని ఆరోపించారు. 19 నుండి 59 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు నెలకు 1500 ఇస్తామని, బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం మహశక్తి పథకం మాయమైపోయినట్లు కాదా..? మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామని ఉచిత బస్సు పథకం ఊహలకి పరిమితం కాదా..? తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు అందరికి కూడా 15000 చొప్పున ఇస్తామన్నారు కానీ ఇప్పుడేమో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇస్తామని ప్రకటించి, రాబోయే విద్యా సంవత్సరానికి కలిపి రూ.25 వేల కోట్లు రావాల్సి ఉండగా కేవలం రూ.9,400 కోట్లు మాత్రమే కేటాయించటంతో ప్రభుత్వం చేతులెత్తేసినట్లు కాదా..? దీపం లబ్ధిదారులలో కోటి 55 లక్షల మంది ఉండగా, 90 లక్షలకు కుదించటం, రూ. 40వేల కోట్లను రూ.2601 కోట్లకు తగ్గించటాన్ని చూస్తే వెలుగునివ్వని దీపం పథకం కాదా..అంటూ ఆమె ధ్వజమెత్తారు. డ్వాక్రా మహిళలకు రూ. 10 లక్షల వరకు సున్నా వడ్డీకి రుణాలు ఇస్తామని ప్రకటించి నిధులు కేటాయించకపోవడం మహిళలను చిన్నచూపు చూడటం కాదా...?అని పలు ప్రశ్నలను సంధించారు. మహిళా ఆగ్రహానికి గురి కావద్దని ప్రభుత్వానికి సూచించారు.ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలన్నీటికీ బడ్జెట్ లో నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల పోరాటాలకు శ్రీకారం చుడతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఈ సమావేశంలో ఎన్ టిఆర్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ దుర్గా కోటేశ్వరి, నగర కమిటీ సభ్యులు డీ సీతారావమ్మ, దుర్గాసి రమణమ్మ, తమ్మిన దుర్గ, అండమాని నాగమణి, దర్శనం పుష్పవతి, మూలి ఇందిర, చింతాడ పార్వతి, బి శాంత, డివిజన్ బాధ్యులు వేలాంగణి రాని, బుజ్జి, సిహెచ్ కుమారి, రేగాని తిమ్మమ్మ, అప్పాయమ్మ, లత, యల్లాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ మెప్మా, హోమ్ ట్రయాంగిల్ ఆధ్వర్యంలో హోమ్ సేవలు

విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మెప్మా, హోమ్ ట్రయాంగిల్ సంయుక్తంగా ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, గృహపకరణాలు, రిపేరింగ్ సేవలకు, హోమ్ ట్రయాంగిల్ అనే ఆప్ ద్వారా వారిలో గల నైపుణ్యం ను విజయవాడ నగర ప్రజలకు అందించి, చక్కటి ఆదాయాన్ని పొందటానికి సదవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మెప్మా ఎండి తేజ్ భరత్. సోమవారం ఉదయం గవర్నర్ పేటలో గల ఎలక్ట్రిషన్ ట్రైనింగ్ సెంటర్ ను విచ్చేసి అక్కడున్న సర్వీస్ ప్రొవైడర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మెప్మా ఎం డి తేజ భరత్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలు పూర్తి అయ్యే తరుణంలో సర్వీస్ ప్రొవైడర్లను ఆన్ బోర్డ్ చేస్తున్నారని ఇప్పటివరకు 824 సర్వీస్ ప్రొవైడర్లను గుర్తించారని, వారి సేవలను అతి త్వరలో ప్రజలకు అందించి వారి ఆదాయాన్ని పెంచే విధంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. 824 సర్వీస్ ప్రొవైడర్లను కేవలం శిక్షణ ఇవ్వటమే కాకుండా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికెట్ ను వారికి అంద చేశారని తెలిపారు. వారికి కేవలం ఉచితంగా శిక్షణ ఇవ్వటమే కాకుండా హోమ్ ట్రయాంగిల్ అనే యాప్ లో ఉచితంగా ఆన్ బోర్డ్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమె కోసం... అందరూ.....

● కబిఎన్ లో ఘనంగా మహిళా వారోత్సవం ● కాన్వాస్ ఆఫ్ ఛేంజ్ పేరుతో వినూత్న ప్రయోగం



విజయవాడ పశ్చిమ, మార్చి 3:(వార్తా ప్రభ ప్రతినిధి)మహిళా సాధికారత... మానవ సాధికారత... ఆదిశక్తి కి మరోరూపం మహిళ... మహిళ లేని లోకం వెన్నెల లేని రాత్రి... అంటూ వందలాది విద్యార్థినులు, మహిళలు ఒక్కటై నినాదాలు చేసారు. కెబిఎన్ కళాశాల యూజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యాన సోమవారం కళాశాలలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 'కాన్వాస్ ఆఫ్ చేంజ్' పేరుతో ఓ వినూత్న ప్రయోగానికి కళాశాల శ్రీకారం చుట్టింది. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యానర్ మీద మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు మహిళా సాధికారత గురించి నినాదాలు, తమ ఆలోచనలు రాసారు. సృష్టి కర్త బ్రహ్మను సృష్టించింది కూడా మహిళే, మహిళ వంటింటి కుందేలు కాదు విజ్ఞాన దేవత అంటూ పలువురు విద్యార్థినులు రాసిన నినాదాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలోనూ మహిళ పాత్ర తప్పనిసరిగా ఉంటుందన్నారు. వేదకాలం నుంచి మహిళల్ని గౌరవించి, వారికి అన్నిటా అగ్రస్థానం ఇచ్చిన మన సనాత సంస్కృతి నేటి తరం గుర్తించాలన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ మహిళని గౌరవించడం, వారికి అండగా నిలబడటం ప్రతి పురుషుడి ప్రాథమిక బాధ్యత అన్నారు. తమ విద్యా సంస్థల్లో మూడువేల మందికి పైగా విద్యార్థినులు చదువుతున్నారని, వారందరి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఉమెన్ స్టడీ స్ సెంటర్ సమన్వయకర్త శ్రీదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళా సాధికారత, మహిళా వికాసం లక్ష్యాలుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, ఉమెన్ స్టడీస్ సెంటర్ సభ్యులు వనమాదేవి, జి.సీతారత్నం, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

వి ఎమ్ సి అధికారులు పలు షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకం దారులకు జరిమానాలు

విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, ప్రజలకు వాటి వాడకం వల్ల ఆరోగ్యం పరంగా జరిగే నష్టాలు పలుమార్లు అవగాహన ర్యాలీ లు నిర్వహించినా ప్రజల్లో ,వ్యాపారాల్లో ఏమాత్రం మార్పు రావడంలేదు. దాంతో వివిఎంసి సిబ్బంది ఆకస్మిక తనిఖీలు, జరిమానాల బాటపట్టారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కేటీ రోడ్ నందు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వాడుతున్న షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పది తనిఖీ చేయగా నాలుగు షాపుల్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వాడుతున్నారు. వారికి మొత్తం గాను రూ 2500 జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణ , శానిటరీ మేస్త్రి కోటయ్య సిబ్బంది తణుకు నాగేశ్వరావు పాల్గొన్నారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే సురేష్ బాబు ఆదేశాల మేరకుశానిటరీ సూపరవైజర్ ఓబేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలు సమాచారం వ్యాపారులు కొందరు వెంటనే తమ తమ సహచర వ్యాపారులకు ఫోన్ ద్వారా చేరవేయడంతో కొందరు అప్రమత్తమై తమ వద్ద వున్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు షాపులనుండి బయటకు దాటేసి జరిమానా నుండీ తప్పించుకొన్నారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి

చేజర్ల మండల తహశీల్దారు బి.మురళి

చేజర్ల మార్చి 03 (వార్తాప్రభ) మండలంలోని రైతులందరూ వ్యవసాయ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధర పొందాలని మండల తహశీల్దారు తెలిపారు.చేజర్ల రైతు సేవా కేంద్రం తనిఖీలో బాగంగా రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ధాన్యం ధరలు అమ్మకాలపై మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి గొల్లపల్లి 24ఎల్ కాలువ అధ్యక్షులు మరియు గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఉడత హజరత్తయ్య టిడిపి మండల అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.ప్రభుత్వం పుట్టికి రూ.19720 చెల్లిస్తోందని తక్కువకు అమ్మి నష్టపోవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.శశిధర్ మరియు వ్యవసాయ సహకార సిబ్బంది పాల్గొన్నారు.

రోజురోజుకి ఇంకా బయట పడుతున్న పసి బిడ్డల అమ్మకాల ఘోరాలు

మరో బాబుని రెస్క్యూ చేసిన కాపాడిన ఎన్. టి. ఆర్. జిల్లా పోలీసులు.

విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి) నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజా శేఖర బాబు కి అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏ.డి.సి.పి ఏ. శ్రీనివాస రావు పర్యవేక్షణలో ఏ.సి.పి. కె. లతాకుమారి, నార్త్ ఏ. సి. పి. శ్రీమతి ప్రవంతి రాయ్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్, నున్న ఇన్స్పెక్టర్లు సిబ్బందితో కలిసి ఈ నెల 1 తేదీన పసి బిడ్డల ను విక్రయించే ముఠాను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సులభంగా డబ్బులు సంపాదించడం కోసం పిల్లలు లేని వారిని/ సంతానలేమితో బాధపడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని అక్రమంగా చిన్న పిల్లలను విక్రయించే ఐదుగురు మహిళలను అడుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి విక్రయించడానికి ఉంచిన ముగ్గురు పిల్లలను స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేసిన సంగతి విధితమే. ఈ క్రమంలో ఆదివారం ఒక పాపను రెస్క్యూ చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో సోమవారం కూడా ఏ.సి.పి. శ్రీమతి కె.లతాకుమారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ , మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందితో కలిసి నిందితులు విక్రయించిన మరొక బాబుని పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఏరియాలో రెస్క్యూ చేసి ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ వారికి అప్పగించారు.

పదో తరగతి విద్యార్థులపై దాతల ఉదారత

హనుమాన్ జంక్షన్, మార్చి 3(వార్తాప్రభ)బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం సమకూరింది. పరీక్షలు అయ్యేంతవరకు నెలరోజుల పాటు కావలసిన సరుకులను కట్టా నరేంద్ర, సరిపల్లి సింధుజ్యోతి, రేకి హోటల్ నిర్వాహకులు చింతల కోటేశ్వర రావులు అందచేసినట్లు అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకరసుభాష్ చంద్ర బోస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రాంబాల సింగ్, ప్రధానోపాధ్యాయులు తోట నాగేశ్వర రావు, పి. డి. వెంకటేశ్వర రావ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పన్నులుకడుతున్నా..సుపరిపాలన లేని వి.ఎం.సి దుస్థితి.

● సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగర వాసులు పన్నులు కడుతున్నా.. సుపరిపాలనలేని దుస్థితికి నగరపాలక సంస్థ దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం దాసరి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో 64 డివిజన్ లకు 49 డివిజన్ లలో వైయస్సార్ పార్టీ కి కార్పొరేటర్లు గెలిచి, మేయర్, స్టాండింగ్ కమిటీ లు ఉండినప్పటికీ, పాలకపక్షమెవరో..! ప్రతిపక్షమెవరో... తెలియని దుస్థితిలో నగరపాలక సంస్థ ఉండటం విచారకరమన్నారు.1981-86 నగరపాలక సంస్థ ప్రత్యక్ష, పరోక్ష ఎన్నికలలో కమ్యూనిస్టుల పాలనలో ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం, 1995-2000 రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీని, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి నిధులు రాబట్టి, నగరాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించామని గుర్తుచేశారు. విజయవాడ నగర పాలక సంస్థ పాలక పక్షంలో ఉన్న స్టాండింగ్ కమిటీ, మేయర్ రాష్ట్రంలో అధికారంలోలేమనే కుంటి సాకులు చెప్పడం సరైనదికాదని హితవు పలికారు. ఇప్పటికే ఆర్ ఐ, బిల్ కలెక్టర్లు ఆయా ప్రాంతాల ఇంటి యజమానులను ఇంటి పన్నులు కట్టండని వత్తిడి తెస్తున్నారని చెప్పారు. వియంసి లోగో లో టాక్స్ టు వర్క్ అని ఉందని, పన్నులు కడుతున్నాం... పాలన ఎక్కడనే అనే అడిగే దుస్థితికి పరిస్థితులను కల్పించవద్దని తెలిపారు. ఇప్పటికే ఎండాకాలం అయినా ' కలుషితం మంచినీరు, అలాగే దోమలు విపరీతం' పెరగడంతో ప్రజలపై దాడి చేసే పరిస్థితిలో అనారోగ్యాల బారిన పడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. దీనికి కారణం మురిగినీటిపారుదల సక్రమంగా లేకపోవడం, మలేరియా డిపార్ట్మెంట్ కి ఇచ్చే పెరధాన్ దోమల నివారణ ఆయిల్స్ సప్లై చేయలేకపోవడమనే దుస్థితికి వచ్చిందని మండిపడ్డారు. మరోపక్క సింగినగర్ డంపింగ్ యార్డ్ కు చెత్తను తరలించేందుకు వాహనాలు లేవని ఆఫీసర్లు చెప్పటంతో వివంసి పాలక పక్షం ఘోర వైఫల్యం చెందిందన్నారు. విజయవాడ నగరంలో 3 నియోజకవర్గాల శాసనసభ్యులు, ఎంపీ, ఇన్చార్జి మంత్రి, నైతిక బాధ్యత వహించాలని, వివంసి కి రాష్ట్రం నుండి నిధులు తెప్పించాలని విజయవాడ నగర ప్రజలకు ధీటైన పాలన కోసం చర్యలు చేపట్టాలని సీపీఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఆందోళనకు ప్రజలను సమాయత్తం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్

ఇబ్రహీంపట్నం మార్చి 03 (వార్తా ప్రభ ప్రతినిధి):-వాహన చోదకులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ తెలిపారు. రవాణా శాఖ రూపొందించిన ట్రాఫిక్ నూతన జరిమానాలు మార్చి ఒకటి నుంచి అమలులోకి వచ్చాయని వాటి పట్ల అవగాహన కలిగి, జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వాహనదారులు తమ వాహనాల రికార్డులను దగ్గర ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు పర్యవేక్షణలో వాహనాల తనిఖీలు చేపట్టి అవగాహన కలిపిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై నూతన రవాణా చట్టం 2019 మేరకు భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల అభ్యున్నతికి నా వంతు కృషి చేస్తా

జి.సుబ్బయ్య, జాతీయ బోర్డు డైరెక్టర్, కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ

విజయవాడ మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి)అట్టడుగు వర్గాలైన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల అభ్యున్నతికి నా వంతు తప్పక కృషి చేస్తానని ఇటీవల కొత్తగా నియమితులైన కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ (డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్) జాతీయ బోర్డు డైరెక్టర్ జి.సుబ్బయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల నన్ను డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ బోర్డు డైరెక్టర్ గా నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ చెందిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ నాయకులు ఈరోజు విజయవాడ ఆర్టీసీ భవన్ లో కార్యవర్గ ఆఫీసులో నన్ను అభినందించటం మరుపురానిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ విజయ రత్నం, ప్రధాన కార్యదర్శి ఏవి రాజు, కోశాధికారి జి. సిహెచ్ కోటయ్య, రవి కిరణ్, రైల్వే యూనియన్ నాయకులు గుటాల పాపారావు, సామ్రాట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తు న్నట్లు వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహా దారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈక్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. అలాగే ఈ కొత్త ఆపరేషన్ కూడా హసీనా, అవామీ లీగ్ మద్దతుదారులపైనే అనే విమర్శలు వస్తున్నాయి. వీటిని బంగ్లా హోంమంత్రి తోసి పుచ్చారు. "డెవిల్ అంటే దేశ వ్యతిరేక శక్తులని అర్థం. దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులు, చట్టాన్ని ఉల్లంఘించే, తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడేవారే లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగుతోంది" అని వెల్లడించారు.

హనుమాన్ నగర్ లో ఘనంగా ఎల్లమ్మ,మల్లన్న, కళ్యాణ మహోత్సవం.

కూకట్ పల్లి,మార్చ్03(వార్తాప్రభ):భక్తులకు కొంగు బంగారం



మల్లన్న,రేణుక ఎల్లమ్మ, కళ్యాణ మహోత్సవం హనుమాన్ నగర్ లో ఘనంగా జరిగింది. సోమవారం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఒగ్గు కళాకారులు రేణుక ఎల్లమ్మ, మల్లన్న పట్నాలు వేసి అమ్మవారిని స్తుతిస్తూ కళ్యాణం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, ఎల్లం నాయుడు,కుమార్ యాదవ్, ఎండి.ఇబ్రహీం,భాషిపాక యాదగిరి, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్ ఆక్రమణ దారులని హడలెత్తించిన ట్రాఫిక్ పోలీసులు

శివాలయం వీధిలో, బ్రాహ్మణ వీధిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి) పలు వ్యాపారాలకు కేంద్ర బిందువైన విజయవాడ పాతబస్తీలో సోమవారం సాయంత్రం ట్రాఫిక్ పోలీసులు ఫుట్ పాత్ ఆక్రమణదారుల నియంత్రణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగర ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్ ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు నేతృత్వంలో వన్ ట్రాఫిక్ సెక్టర్ వన్ సిఐ

ఉమామహేశ్వరరావు , ఎస్సై శ్రీధర్ , వారి సిబ్బంది వన్ టౌన్ లోని ఎప్పుడూ రద్దీగా ఉండే పాత శివాలయం వీధి, బ్రాహ్మణ వీధి లలో పాత చారులు నడిచే నడకదారిని ఆక్రమించి దుకాణాలు, పచారి దుకాణాలు, పుష్ కార్ట్ ,షాపులో ముందు ఆక్రమించి పెట్టిన పలు రకాల దుకాణాలను తొలగించారు. అలాగె దుకాణదారులను ఆయా వీధిలో వ్యాపారం చేసే తోపుడుబండ్లవారను రోడ్లపై ఆక్రమించి పాదచారులు, ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని,ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని,ట్రాఫిక్ అంతరాయం వల్ల ఏర్పడే ఇబ్బందులు వివరిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ రోడ్లలో షాపుల ముందు రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనదారులక్కూడా జరిమానా విధించసారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులతో పాటుగా హెడ్ కానిస్టేబుల్ రాజు కానిస్టేబుల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల లను పరిశోధనాలయాలుగా తీర్చిదిద్దాలి

-డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డిశ్రీను

విజయవాడ మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి)ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి, రామన్ పరిశోధనకు నోబెల్ బహుమతి లభించి 95 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర కార్యాలయం విజయవాడ లో రామన్ పరిశోధనల పై వైజ్ఞానిక సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు ముఖ్య సమన్వయకర్తగా వ్యవహరించిన డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల శాస్త్రవేత్తల పట్ల ప్రయోగాల పట్ల చక్కటి అభిరుచి కలిగించటానికి సైన్స్ ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవ టానికి ప్రతి సంవత్సరం నిపుణులచే వైజ్ఞానిక సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ముఖ్యవక్త గా విచ్చేసిన శ్రీ పి శ్రీనివాస శాస్త్రి భౌతికశాస్త్ర అధ్యాపకులు ఆంధ్ర లయోలా కళాశాల విజయవాడ వారు మాట్లాడుతూ యువత ను మాదక ద్రవ్యము ల వైపు నుండి వైజ్ఞానిక రంగం వైపు మరలించాలని కోరుతూ రామన్ పరిశోధనలోని ముఖ్య అంశాలను వివరించారు. జిల్లా నలుమూలల నుండి వంద లాది సైన్స్ ఉపాధ్యాయులు వైజ్ఞానిక సదస్సులో పాల్గొని రామన్ పరిశోధనలను తరగతి గదులలో వివరించటానికి ఫల ప్రదమైన చర్చ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్.లెనిన్ ప్రొఫెసర్ ఇన్ మ్యాథమెటిక్స్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం... మైనం హుస్సేన్. డిస్టిక్ సైన్స్ ఆఫీసర్. వి టి ఆర్ నెహ్రూ రిసోర్స్ పర్సన్. డి పి ఆర్ టి నాయకులు డాక్టర్ పెదగమల్ల నాగరాజు, ఈ. వెంకటరెడ్డి, అచ్చన. శ్రీనివాస్ ఎన్ జోజయ్య. పి సుబ్రహ్మణ్యం. పి కుమార్ రాజా. తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత నిర్మూలనే ధ్యేయంగా కృషి చేయాలి.

● యువతులు పోషకాహారం తీసుకోవాలి. ● గర్భిణీలు,చిన్నారులకు పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి. ● ప్రతి ఒక్కరు ఆహార విషయంలో జాగ్రతలు తీసుకోవాలి.- ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి..

విశాఖపట్నం,మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి)యువతులు,చిన్నారులు ఆహారంలో పోషకాలతో కూడిన పదార్థాలు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని,రక్తహీనత నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ముఖ్యంగా గర్భిణీలు నిత్యం పోషకవిలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పిలుపునిచ్చారు.అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా లీ ఫార్మా లిమిటెడ్ సంస్థ అద్వర్యంలో రఘు ఫార్మసీ కాలేజిలో సుమారు 250 పైగా యువతులకు రక్తహీనత పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. రక్తబలహీనతలను ఎలా అధికమించాలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి మాట్లాడుతూ రక్తహీనతపై పెద్దఎత్తున ప్రచారం కల్పించాలని,రోజు వారిగా మనం తినే ఆహారంలో తప్పని సరిగా పోషకవిలువలు ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. . ఈ కార్యక్రమం లో . జయలక్ష్మి.. సరోజిని . మరియు లీ ఫార్మా సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా పి.వి. ప్రసాద్ 77 వ జన్మ దిన వేడుక

నూజివీడు: మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) నూజివీడులో ప్రముఖ సామాజిక సేవాకర్త, దానిష్ ఎయిడ్, ఏషియన్ ఎయిడ్ డైరెక్టర్ పీవీ ప్రసాద్ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన 77వ సంవత్సరం నుండి 78వ సంవత్సరంలో అడుగు పెట్టడం అభినందనీయమన్నారు. ప్రపంచంలోని పలు దేశాలకు నూజివీడు పరిసర ప్రాంతాల నుండి పంపించి ఎన్నో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించారన్నారు. ఆయన మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని పేద కుటుంబాలకు చేయూతగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ రాణి, అమెరికన్ ఆసుపత్రి పిఆర్ఓ గంటా పాల్, బేతేలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జాషువా, బి వినోద రావు, ప్రముఖ కంటి వైద్య విభాగం మేనేజర్ దేవదత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోండి

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు

విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం ఉదయం శాఖధిపతులు మరియు సచివాలయ సిబ్బందితో టెలికాన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సానిటేషన్, ప్లానింగ్, ఎమినిటీ సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని, ఎమినిటీస్ అందరూ సకాలంలో పన్నులు వసూలు చేయాలని, ఒక సచివాలయం పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న వెంటనే స్పందించి పరిష్కరించాలని, అధికారులు ఎప్పుడు వారిని పర్యవేక్షిస్తూ వారికి కావలసిన సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని, అన్నారు. ఫీల్డ్ లెవెల్ లో ఉన్న ప్రతి చిన్న సమస్యను క్షుణ్ణంగా గమనించి అధికారులకు తెలియజేసి తగిన చర్యలు పరిష్కారాన్ని అందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు.

పర్సనాలిటీ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం మార్చి 03(వార్తా ప్రభ ప్రతినిధి):- స్థానిక ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఏఐఎంఎల్ అండ్ డి ఎస్ ఆధ్వర్యంలో ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. కెరీర్ డెవలప్మెంట్ సోమవారం జరిగిన అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాండ్రగుంట రామకృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు పెరగడానికి ప్రణాళిక అత్యంత అవసరమని, విజయం సాధించాలి అంటే ముందస్తు గా భవిష్యత్తు పై అవగాహన ఉండాలని తెలిపారు. పలు భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు. ఇంటర్వ్యూలకు వెళ్లేటప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఏఐఎంఎల్ హెచ్ ఓ డి షేక్ షబాజ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ హెడ్ ఆప్ డిపార్ట్మెంట్ కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐ సాయిరాం,వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాదన్నగారిపల్లిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పాల్గొన్న జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ మరియు ఆత్మకూరు ఆర్.డి.ఓ. పావని



కలువాయి మార్చి 03 (వార్తాప్రభ) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలోని మాదన్న గారిపల్లి రామన్న గారిపల్లి గ్రామములలో గత ప్రభుత్వంలో జరిగిన రీసర్వే కార్యక్రమంలో 465 ఎకరాల దరఖాస్తు భూములను అసైన్మెంట్ భూములు ప్రభుత్వ భూములుగాను మరియు పట్టా భూముల విస్తీర్ణములలో ఏర్పడిన వ్యత్యాసములు మొదలగు విషయములపై శ్రీయుత జాయింట్ కలెక్టర్ కార్తీక్ మరియు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పావని అధ్యక్షతన మాదన్న గారిపల్లి గ్రామ సచివాలయం నందు సోమవారం ప్రత్యేక ప్రజా పరిస్కారం వేదికను నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు మాదన్న గారిపల్లి రెవెన్యూ పరిధిలో భూములు ఉన్నటువంటి రైతులందరూ పాల్గొని వారి భూ సమస్యలను ఉన్నతాధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అర్జీలు ఇచ్చినటువంటి రైతుల సమస్యలను వారంలో పరిష్కరించాలని స్థానిక తహశీల్దారుని జాయింట్ కలెక్టర్ ఆదేశించాడు.ఈ కార్యక్రమంలో సర్వే ఏ.డి నాగశేఖర్ మండల తహశీల్దారు శ్యామసుందర రాజ డి.టి మండల సర్వేయర్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో పథకాలు పోలీసు సిబ్బందిని అభినందించిన.ఎస్పీ.

ఆదిలాబాద్ (నేటి మనదేశమ్ ప్రతినిధి): .మూడవ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడలు రెండు నెలల పాటు కరీంనగర్ నందు జరిగిన సందర్భంలో జిల్లా నుంచి పాల్గొన్న పోలీసు సిబ్బందికి 8 రంగాలలో 10 పథకాలను సాధించి జిల్లా కీర్తిని పెంపొందించడం జరిగింది. ఈ పది పథకాలను ఏడుగురు సిబ్బంది సాధించడం హర్షనీయం

10న తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై మిలియన్ మార్చ్

● గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డేను జయప్రదం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ. ● సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బండకింది సింగరాయ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ(టియుజేఏసి) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం ● ముఖ్య అథితిగా హాజరైన టియుజేఏసి సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి.

జవహర్ నగర్, మార్చి,03:(వార్తా ప్రభ)ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర విభజన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల న్యాయమైన, ప్రజాస్వామికమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి-10 న టాంక్ బండ్ పై గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. సర్పంచుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బండకింది సింగరాయ గౌడ్ అధ్యక్షతన 2025, మార్చి-2, ఆదివారం రోజు, మేడ్చల్, స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల ముందు తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ కార్యక్రమం జరిగింది. తెలంగాణ స్వతంత్ర సమరయోదుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టియుజేఏసి రాష్ట్ర కమిటీ అచ్చువేసిన కరపత్రాలను ఆవిష్కరించారు. టియుజేఏసి సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి ముఖ్య అథితిగా ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. 2011, మార్చి-10 సీమాంధ్ర దోపిడీ పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తి, దండెత్తిన రోజే మిలియన్ మార్చ్ అని గుర్తుచేశారు. పోలీసుల బూట్ల చప్పులతో, తుపాకీ తూటలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించిన మహోజ్వలమైన రోజు అని పేర్కొన్నారు. జై తెలంగాణ అంటూ మిలియన్ మార్చ్ లో పాల్గొన్న దినంగా ప్రతి సంవత్సరం మార్చి-10 న ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అమరుల స్ఫూర్తితో మరో జలియన్ వాలాబాగ్ తలపించేలా తెలంగాణ ఉద్యమం ఉక్రోషంతో తెగించి, తెగువతో పోరాడిన వీరోచితమైన దినమని కొనియాడారు. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ పై1969 అమరుల యాది మొదలు 2001 నుండి అమరులైన ఆత్మ బలిదానాల సాక్షిగా సాగిన సాగర కెరటమే మిలియన్ మార్చ్ అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షాలను, గోడును విస్మరించిన కేసీఆర్ నియంత పాలనలో అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించారని ఎత్తిచూపారు. ప్రశ్నించిన మేధావులను, ఉద్యమకారులను, విద్యార్థులను ఉక్కుపాదంతో అణిచివేతకు గురిచేశారని ఆరోపించారు. అక్రమ కేసులకు పాల్పడి, జైళ్ళలో నిర్భందించి ఆధునిక హిట్లర్ గా వ్యవహారించిన కేసీఆర్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు తమ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లుగా 250 గజాల ఇంటి స్థలంతోపాటు, ఉద్యమ కారులకు 30 వేల గౌరవ భ్రుతి ప్రతినెలా ఇస్తామని చేసిన వాగ్దానం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పునర్ నిర్మాణం కోసం కృషి చేయవలసిన అవసరం నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు. కావున గత ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల అనుసరించిన తప్పిదాలను, వివిక్షతను, నిర్లక్ష్యాన్ని విడనాడి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల, కళాకారుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధిని ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా 2025, మార్చ్-10 న హైదరాబాద్, టాంక్ బండ్ పై జరిగే మిలియన్ మార్చ్ డేను విజయవంతం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలకు పిలుపునిచ్చారు. టియుజేఏసి సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి తోపాటు ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి, పీఓడభ్ల్యూ(విముక్తి) రాష్ట్ర నాయకురాలు పెర్క సునిత, న్యూడెమోక్రసీ శివబాబు, కాంగ్రెస్ మైనార్టీ మరియు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం.డి నూరుద్దీన్ ఫారూక్, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, బీఎస్పీ జవహర్ నగర్ అధ్యక్షులు బిర్రు యాకస్వామి, బీఎస్పీ మహిళా విభాగం సుప్రీయ రెడ్డి, టివిఐవి మబ్బు బాలు, గౌడసంఘం బండి రమేష్ గౌడ్, భహుజన రక్షణ సమితి రామగిరి విజయ్ శంకర్, అడ్వకేట్స్ ఫోరం అతిక్, జావిద్, జవహర్ నగర్

జర్నలిస్టులు కొన్నె వేణు ద్రావిడ, మహంకాళి బిక్షు, గిరి, టియుజేఏసి కళ్ళెపు చర్చల చంద్రన్న ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘం బాబన్న, తెలంగాణ ఉద్యమ కళాకారుల నాయకులు ఏ.యాదగిరి, డోలక్ యాదగిరి, గంగి రాజు, మరియు డి.జంగయ్య తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో మహానీయులు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. జై తెలంగాణ అంటూ తెలంగాణ ఉద్యమకారులు తమ ఉద్యమ పాటలతో ఉత్తేజ పరిచారు.

పర్యాటక కేంద్రంగా కొండపల్లి అభివృద్ధి

● పర్యాటక ప్యాకేజీలో కొండపల్లి బొమ్మలు, జలపాతాలు చూపించే ప్రయత్నం ● అత్యధిక మంది పర్యాటకులు విచ్చేసే విధంగా పర్యాటక శాఖ ప్రచారం ● రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్

ఇబ్రహీంపట్నం, మార్చి 3 (వార్తా ప్రభ ప్రతినిధి):- కొండపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. కొండపల్లి బొమ్మల కాలనీలో సోమవారం ఆయన పర్యటించారు. బొమ్మల తయారీ కళాకారులతో మాట్లాడారు. మూసి ఉన్న పురావస్తు శాఖ కన్సర్వేషన్ అసిస్టెంట్ వారి కార్యాలయాన్ని పరిశీలించారు. దీనికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ జైన్ మీడియాతో మాట్లాడుతూ శని, ఆదివారాలు పర్యాటక ప్యాక్ లో కొండపల్లి బొమ్మలను చూపించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. కొండపల్లి బొమ్మల ప్రత్యేకతలను ప్రజలకు వివరించడం పర్యాటక శాఖ బాధ్యత అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు.. పర్యాటక ప్యాకేజీలో అమరావతితో పాటు దుర్గగుడి, చారిత్రాత్మక ప్రదేశమైన కొండపల్లి ఖిల్లా, కొండపల్లి బొమ్మలు, జలపాతాలు చూపించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. నేడు కళాకారులు సొంతంగా తయారు చేసి విక్రయిస్తున్నారని, దీనిని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో ఇలాంటి కళాకారులు ఎక్కడ ఉంటే అక్కడ అనుభవ కేంద్రం ఉంటుందని చెప్పారు. కొంతమంది పర్యాటకులు విచ్చేసి

హస్తకళాకారులతో మమేకమై ఎలా తయారు చేస్తున్నారో పరిశీలిస్తారని, బొమ్మలు కొనుగోలు చేస్తారని వివరించారు. విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలో ఉన్న కొండపల్లికి పర్యాటకులు స్వయంగా వస్తున్నారని, ఇంకా ఎక్కువ మంది పర్యాటకులు విచ్చేసే విధంగా ప్రభుత్వం, పర్యాటక శాఖ ప్రచారం చేస్తాయన్నారు. పర్యాటకులకు కొండపల్లి బొమ్మల చరిత్రను వివరించేందుకు కొంతమంది స్థానికులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనుభవ కేంద్రాన్ని చరిత్రను వివరించేందుకు ఏర్పాటు

చేస్తామన్నారు. అలాగే కొండపల్లిలో అడవుల్లో జలపాతాలు కూడా చూపిస్తామన్నారు. అంతేకాకుండా కొండపల్లి ఖిల్లా కు వెళ్లే మార్గాన్ని పరిశీలించి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం విజయవాడ, హైదరాబాద్ నగరాల్లో హోర్డింగ్ లు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

● స్వామికి తలంబ్రాలు పోస్తున్న పురోహితులు
● స్థానికఆలయంలో 23వ వార్షికోత్సవ వేడుకలు

తొర్రూర్ మార్చి 2(వార్తా ప్రభ)పట్టణం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ భూ నీలా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఆలయ కమిటీ వికాస తరంగణి శాఖ నిర్వహణలో 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ లా స్థానాచార్యులు ఓలేటి యాదగిరాచార్యులు ప్రధానార్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యుల వేద మంత్రములతో ఘనంగా నిర్వహించారు.సాయంత్రం 7 గంటలకు స్వామి వారి కల్యాణ మహోత్సవం జరిగింది ఈ భక్తులను ఉద్దేశించి ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు గీతా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం మరువలేనిదన్నారు. భక్తుల సహకారం నూతన గదుల నిర్మాణం అనుకున్న దాని కన్నా ఎక్కువ అయినా విజయ వంతంగ నిర్మాణం జరిగింది ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.గత రెండు సంవత్సరముల నుండి భక్తుల వివాహ వార్షికోత్సవ పుట్టినరోజు ల పవిత్ర మాసాల సందర్భంగా గానిభ క్తుల సహకారం తో విజయవంతంగా నిర్వహిస్తున్న "శాశ్వత శని ఉపహార ప్రసాద కైంకర్య సేవ" ప్రతి శనివారం శనివారం నిర్వి గ్నంగా కొనసాగుతుంది అలాగే మన శ్రీవారు అలంకార ప్రియులు కావున ప్రతి శనివారం స్వామివారికి పూలంగి సేవ దిగ్విజయంగా కొనసాగుతుంది ఇదంతా భక్తులు సహకారమే భక్తులే లేకుంటే ఒక విధంగా భగవంతుడే లేడు భక్తికి అలా లొంగుతాడు ఈశ్వరుడు కావున మన ఇళ్లలో జరిగే శుభకార్యాల రోజున గాని పెళ్లిరోజులు గాని వివాహ మహోత్సవంలో గాని మీరు ఇట్టి సేవలో కైంకర్య సేవలో తరించ వచ్చును ఆలయానికి సహకరించిన అందరిని పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.స్వామి వారి సేవలో ఆలయ స్థానాచార్యులు ఓలేటి యాదగిరిరాచార్యులు ప్రధానార్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యుల కు ప్రత్యేక ధన్యవాదములు అన్నారు కళ్యాణ మహోత్సవాన్ని వివాహ తంతు ను వేదో క్తంగా చేపట్టి,తీర్థ ప్రసాదములు వితరణ చేసారు. ఈ కార్యక్రమం లో డా కే రాజేందర్ రెడ్డి, డా. కే యాదగిరి రెడ్డి,ఎన్. కృష్ణమూర్తి,వెంకట్ రెడ్డి,కే శ్రీనివాస్ కే. ప్రభాకర్ గీతారెడ్డి,శారద, లక్ష్మి,ప్రసూనా, రేణుక, విజయలక్ష్మి, శశికళ,గీతా రాణి,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఎస్.కే.ఎన్.ఆర్ కళాశాలకు మంచి పేరు తేవాలి

హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు, వకీలు కాసుగంటి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల,మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి):ఇంటర్మీడియట్లో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పేరు తేవాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు, వకీలు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులను కోరారు. సోమవారం మధ్యాహ్నం శ్రీ కాసుగంటి నారాయణరావు బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ డా. దాసరి నాగభూషణం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రానున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్, ఆర్ట్స్ విద్యార్థులకు కాసుగంటి కుటుంబం తరఫున, జస్టిస్ పుల్లా కార్తీక్ ప్రకటించిన మేరకు విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందిస్తామని కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాసుగంటి లక్ష్మణ్ కుమార్, శ్రీ కాసుగంటి నారాయణరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ అశోక్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆడెపు శ్రీనివాస్, అధ్యాపక బృందం సాయి మధుకర్, లెఫ్టినెంట్ రాజు, గోవర్ధన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు,జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్, పలువురు జూనియర్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

జిల్లా వ్యాప్తంగా జోరుగా సభ్యత్వ నమోదు.

శేరిలింగంపల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి.

హైదరాబాద్ :మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) త్వరలో జరిగే టీయూడబ్ల్యూజే -ఐజేయూ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల ఒకటో తేదీ నుండి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు,మంచి స్పందన లభించిందన్నారు.త్వరలో జిల్లా మహాసభలు నిర్వహించాలని ఇటీవలే జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు,అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గములో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టుల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా యూనియన్ లో చేరిన వివిధ మీడియా సంస్థలకు చెందిన విజయ్,భూమేష్,షకీల్,శశి,ప్రవీణ్,షఫీ,శ్రీనివాస్,ఖాజా తదితరులకు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా సభ్యత్వాన్ని అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి దూపం ప్రసాద్,క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మాధవ రెడ్డి ప్రెస్ క్లబ్ ,వైస్ ప్రెసిడెంట్లు ప్రణయ్ ముదిరాజ్,శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసీన్, కోశాధికారి వరుణ్,కార్యదర్శి నరేష్,నాగరత్నం,ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు శంకర్,నర్సిహ్మ,షర్ఫ్యూద్దీన్ మహేందర్,బస్వకుమార్ ప్రభాకర్ రెడ్డి,టిల్లు,సీనియర్ జర్నలిస్ట్ నగేష్,తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ఆధునిక సాంకేతిక విద్య

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి) : ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అభ్యర్థులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో, మంచిర్యాల పట్టణంలోని ఐ.టి.ఐ. కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నేటి పోటీ ప్రపంచంలోని సాంకేతికను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోండి

-జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశం

శేరిలింగంపల్లి,మార్చి 3 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి జోన్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది.జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి,చందానగర్,యూసుఫ్ గూడా,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి.ఇందులో జోనల్ కార్యాలయంలో 3,శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక,పన్ను విభాగం,ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు.చందానగర్ సర్కి కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

- శాసనసభ్యులు గాంధీ

శేరిలింగంపల్లి,మార్చి 3 (వార్తాప్రభ):మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, చిన్న చిన్న సమావేశాలు పేట్టుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని,సంఘము సమావేశాలు,కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సంఘం కార్యలయం ను నిర్మించుకోవడం అభినందనియం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువచ్చిన పరిష్కరిస్తానని , మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడల రాజు,ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్,కొక్కుల బాల్ రాజు గుప్తా,జనరల్ సెక్రటరీ కొందూరు మురళి గుప్తా,కోశాధికారి:-దొడ్ల సుధాకర్ గుప్తా,మండల మాజీ ప్రెసిడెంట్ గోలి రాజు,లింగం గుప్తా,శ్రీనివాస్ గుప్తా,బద్దం భాస్కర్ గుప్తా,మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జోడాస్ బహుళ జాతి ఔషధ సంస్థ కు 60 మంది ఎంపిక

విస్సన్నపేట మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి)స్థానిక మండల కేంద్రంలో వికాస్ పీజీ ఫార్మసీ కళాశాల నందు జోడాస్ ఫార్మసీ నిర్వహించిన ఇంటర్వ్యూలో 250 మంది హాజరు కాక 60 మంది ఎంపికైనట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి జగదీష్ మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యా సంస్థల అధినేత నరేంద్ర నర్సిరెడ్డి అందరిని అభినందించారు. సంస్థ డైరెక్టర్ ఐ శ్రీనివాసరావు, హెచ్ఆర్ ఎం భరత్, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ సుధీర్ రెడ్డి వికాస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు డాక్టర్ పి వెంకట్ డాక్టర్ తదితరులు పాల్గొన్నారు . జోడాస్ సంస్థతో వికాస్ విద్య సంస్థ పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నట్లు వికాస్ కళాశాల చైర్మన్ ఎన్ నర్సిరెడ్డి తెలియజేశారు.

పంచమ ఆత్మీయ సంబరాలకు సర్వం సిద్ధం

విస్సన్నపేట మార్చి 3: (వార్తాప్రభ ప్రతినిధి)స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ 19 81- 82 10వ తరగతి పూర్వ విద్యార్థినీ విద్యార్థుల అపురూప ఆత్మీయ కలయిక సంబరాలను సత్తుపల్లి రోడ్డు లోని భారతి సేవ సెలబ్రేషన్స్ నందు 9వ తేదీన జరుపుకోనున్నట్లు విద్యార్థుల కమిటీ మీడియా సమావేశంలో తెలియజేసింది. 44 సంవత్సరాలలో ఇది ఐదవ సారి ఆత్మీయ అనుబంధ సంబరాలను జరుపుకుంటున్నామని వారు చెప్పారు. దేశ విదేశాలలో ఉన్న వాళ్ళు ఆనాటి తరగతి విద్యార్థిని విద్యార్థుల ముని మనవళ్ళు కోడళ్ళు కూడా రానున్నారని ఇది కొసమెరుపు అని చెప్పారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

● ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిలా అధ్యక్షులు యక్కలి మణిదీప్

గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) : ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అందుకు నిదర్శ నం.. రాష్ట్ర బడ్జెట్ లో ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ కి నిధులు కేటా యించాటమేనని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణా జిల్లా అధ్యక్షులు యక్కలి మణిదీప్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధముగా రాష్ట్ర బడ్జెట్లో ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ కి రూ.515.95 కోట్లును కూటమి ప్రభుత్వం కేటాయించడం హర్షనీయమని అన్నారు. ఆర్యవైశ్యలకు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు మణిదీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో గుడివాడ నియోజకవర్గంలోని ఆర్యవైశ్య సంఘీయుల సంక్షేమానికి కృషి చేస్తానని మీడియా సమావేశంలో మణిదీప్ పేర్కొన్నారు.

ఘనంగా సైన్స్ పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు

కాకినాడ,మార్చి 3 (వార్తాప్రభ) : పాఠశాల విద్యాశాఖ మరుయు సమగ్ర శిక్ష ఆధ్వర్యం లో స్థానిక పైండా సత్తిరాజు మున్సిపల్ బాలికోన్నత పాఠశాల,సాలిపేట నందు జాతీయ సైన్స్ వారోత్సవాలను పురస్కరించుకుని సైన్స్ పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.వికసిత్ భారత్‌లో విజ్ఞానం,నూతన ఆవిష్కరణలలో గ్లోబల్ నాయకత్వానికి భారత యువతను శక్తివంతం చేయడం అనే అంశం పై పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పోటీలకు 32 పాఠశాల నుంచి 218 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్ వినీల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ పోటీలు సహకరిస్తయన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని జె. సుబ్బలక్ష్మి, వి.ఎస్.వి రమణమూర్తి ఈ పోటీలను నిర్వహించారు.

నేడే జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ పోటీలు.. మంగళవారం నాడు శ్రీమతి పైండా సత్తిరాజు మున్సిపల్ బాలికోన్నత పాఠశాల నందు జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస వినీల్ తెలిపారు. ఆదివారం ఆన్ లైన్ లో నిర్వహించిన క్విజ్ పోటీలలో 2356 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారినుంచి వందమందిని ఎంపిక చేసి మంగళవారం జిల్లా స్థాయి క్విజ్ నిర్వహిస్తారు. విజేతలకు జిల్లా విద్యాశాఖధికారి పిల్లి రమేష్, సమగ్ర శిక్ష ఏపిసి వేణుగోపాల్ రావు వారిచే బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస వినీల్ తెలియజేసారు.

గుడివాడ అభివృద్ధికి నిధుల మంజూరులో ప్రాధాన్యతనివ్వాలి.. ఎమ్మెల్యే రాము

గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) : గుడివాడ నియోజక వర్గంలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అయన మాట్లాడుతూ గుడివాడలో రోడ్ల సమస్యను ప్రత్యేకంగా గుర్తించాలని, ఈ శాసనసభ వేదికగా విజ్ఞప్తి చేస్తునన్నారు. రాష్ట్రంలో గుంతలు లేని రహదారుల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే వేలాది కిలోమీటర్లు మేర రోడ్లపై గుంతలు పూడ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్ల అభివృద్ధి లేకపోవడంతో గుడివాడ నియోజకవర్గంలో సమస్య తీవ్రంగా ఉందన్నారు. అనేక ప్రాంతాల్లో ప్రధాన రహదారులు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. రోడ్లకు ఇరువైపులా కాలువలు ఉండడంతో సమస్య ఎక్కువగా ఉందన్నారు. ప్రధానంగా గుడివాడ బైపాస్ రోడ్డు, గుడివాడ – పోలుకొండ, పోలుకొండ – ఇలపర్రు, గుడ్లవల్లేరు – ముదినేపల్లి, సిద్ధాంతం – పెదఎడ్లగాడి, పెంజెండ్ర, తట్టివర్రు రోడ్ల అభివృద్ధికి నిధుల కేటాయింపులో గుడివాడకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

రేపటి నుంచి తపస్సు కాలం...

● 40 రోజులు పాటు శ్రమ దినాలు ... ● దీక్ష చేపడుతున్న క్రైస్తవ విశ్వాసులు...
● నియమ నిబంధనలు వివరించిన ఫాదర్ ఎన్ డేవిడ్ రాజు...

మచిలీపట్నం,మార్చి 3 (వార్తాప్రభ) : విశ్వవ్యాప్తంగా రేపటి నుంచి తపస్సు కాలం ప్రారంభం కానుంది. ఈనెల 5న విభూది బుధవారం నుంచి తపస్సు కాలం ప్రారంభమవుతుంది. 40 రోజులపాటు శ్రమది నాలు ఆచరించడానికి క్రైస్తవ విశ్వాసులు దీక్ష చేపడతారు. ఇందుకోసం మచిలీపట్నంలోని ఆర్సియం దేవాలయం సంసిద్ధమయింది. దేవాలయ ప్రాంగణంలో గల 14 స్థలాలు కొత్త రూపును సంతరించుకున్నాయి .ఇందుకు సంబంధించిన నియమ నిబంధనలను మచిలీపట్నం కు చెందిన పరిశుద్ధ సిలువ దేవాలయం ఫాదర్ ఎన్ డేవిడ్ రాజు తెలియ పరిచారు. ఈ శ్రమల కాలం ప్రతి ఒక్కరికి దీవెనకరంగా మారాలని ఆశిస్తూ ప్రార్థిస్తామని ఫాదర్ డేవిడ్ రాజ్ సోమవారం తెలిపారు. తపస్సు కాలంలో దీక్ష చేపట్టే విశ్వాసులు తెల్ల దుస్తులు ధరించి జఎ మాల ఆచరించాలన్నారు. ప్రతిరోజు బైబిల్ పఠనం చేస్తూ ధ్యానంలో పాల్గొనాలని అలాగే దివ్య బలి పూజలో పాలుపంచుకోవాలని సూచించా రు. సర్వేశ్వరుని పదిఆజ్ఞలు , తిరుసభ కట్టడాలను గమనంలో పెట్టుకొని జీవించాలన్నారు .రోగుల పరామర్శ ,వృద్ధులకు తోడ్పాటు ,పేదలు అనాధలను ఆదరించే రీతిలో రోజుకు కనీసం రెండు పుణ్య కార్యాలు చేపట్టాలన్నారు .దీక్షాపరులు ప్రతిరోజు ఒక పూట ఉపవాసం ఆచరించాల్సి ఉంటుందన్నారు. దేవునికి స్తోత్రం అంటూ ఒకరికి ఒకరు అభివాదం చేసుకోవాలన్నారు. విభూది బుధవారం ఉదయం జరిగే దివ్య బలి పూజతో ఈ తపస్సు కాలం ప్రారంభమవుతుందన్నారు . ప్రతి బుధవారం, శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో శిలువ మార్గం ఉంటుందని అలాగే ప్రతిరోజు తపస్సు కాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విచారణ కేంద్రం మచిలీపట్నం తో పాటు విచారణ పరిధిలో గల 15 సంఘాలలో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఏప్రిల్ 4 నుంచి 6 వరకు మూడు రోజులు పాటు మచిలీపట్నం విచారణ ప్రాంగణంలో పవిత్రాత్మ ప్రార్థనా సమావేశాలు జరుగుతాయని ఈ సమావేశాలకు బాపట్ల నుంచి ఫాదర్ డి సామయేలు హాజరవుతారని తెలిపారు. ఈనెల 10 నుంచి ఏప్రిల్ 8 వరకు విచారణ పరిధిలో గల 15 సంఘాలలో దివ్య బలి పూజలు , సిలువ మార్గాలు నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 13న ప్రామికొమ్మల ఆదివారంను ఘనంగా జరుపుకుంటామని అలాగే ఏప్రిల్ 18న పవిత్ర శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా బందరు పురవీధులలో పరిశుద్ధ బహిరంగ సిలువ మార్గం నిర్వహించడం జరుగుతుందన్నారు. 19 వ తేదీ పవిత్ర శనివారం రాత్రి పాస్కా జాగరణ,20న ఈస్టర్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడానికి క్రైస్తవ విశ్వాసులు సమాయత్తం కావాలని ఫాదర్ డేవిడ్ రాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు..

పెనుగంచిప్రోలు,మార్చి 3 (వార్తాప్రభ) : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు లోని స్థానిక కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం నాడు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేగినేటి రమణ ఆధ్వర్యంలో స్థానిక ఏఎస్ఐ నాగేశ్వరరావు ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లింగ సమానత్వం సాధించడానికి పురుషుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సమాజంలో ఎన్ని మార్పులు జరిగినప్పటికీ ఇంకా మహిళలకు పూర్తి స్వేచ్ఛ, సాధికారత రాలేదని ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. వ్యాసరచనకు సంబంధించి విద్యార్థులకు నాగేశ్వరరావు, సత్యనారాయణ పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయుని సుమలత న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాట్ల,నిరంజన్, దానయ్య ,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వై.ఎస్.ఆర్. పార్టీ అధ్యక్షులుగా యానాల సురేష్

పెనుగంచిప్రోలు,మార్చి 3 (వార్తాప్రభ) : జగ్గయ్యపేట పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన యానాల సురేష్ ని గ్రామ వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షుడిగా మండల వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు అనిగండ్లపాడు గ్రామ నాయకుల సమక్షంలో ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరు శివాజీ నూతనంగా ఎన్నికైన గ్రామ వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు సురేష్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తకు అందుబాటులో ఉండాలని, గ్రామ లో సీనియర్ నాయకులు కలుపుకొని పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో పాలుపంచుకోవాల ని, కూటమి ప్రభుత్వం చేస్తున్న విధ్వాసం పాలనను, ప్రజల పక్షాన పోరాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి, సర్పంచులు, శివాపురం, అనిగండ్లపాడు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన సదస్సు..

పెనుగంచిప్రోలు,మార్చి 3 (వార్తాప్రభ) : చిల్లకల్లు ప్రాజెక్టు ఐసిడిఎస్ అధికారిని లక్ష్మి భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషా రాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలోని కేఎల్ స్కూల్ నందు బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది, పెనుగంచిప్రోలు ఆరవ అంగన్వాడి సెంటర్ నందు మరియు కేఎల్ స్కూల్ నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెచ్ ఎం లలిత కుమారి, పాస్టర్ జి దావీదు,పూజారి వి ప్రభాకర్,పాస్టర్ పి సురేష్, కిషోర బాలికలు తల్లులు అంగన్వాడి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు నిండకముందే బాల్యవివాహాలు చేయకూడదని లైంగిక. వేధింపులపై బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది . మరియు పిల్లలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుగంచి ప్రోలు గ్రామ 12 సెంటర్ల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

జిల్లా వ్యాప్తంగా కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలపై ఆకస్మిక సోదాలు

కాకినాడ,మార్చి 3 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలపై అకస్మిక తనిఖీలు, సోదాలు నిర్వహిస్తు న్నారు.ఈ సోదాలలో పోలీసు జగిలాలు, బాంబులను నిర్వీర్యం చేసే విభాగం,స్థానిక పోలీసులు పాల్గొనుచున్నారు.కొరియర్ సేవలు,రవాణా సేవలు అందించే కార్యాలయాలను తనిఖీ దీపావళి బాణాసంచ, పేలుడు సంభవించే గుణం గల రసాయనాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి కోసం సోదాలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వస్తువులపై ఆరా తీస్తున్నారు.పేలే గుణం గల రసాయనాలు, పదార్థాలను,మత్తు, మాదక ద్రవ్యాల వంటి పదార్థాలను రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ తెలిపారు.

అన్నదానం కు రు.20 వేల 116/- విరాళం..

పెనుగంచిప్రోలు, మార్చి 3 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవార దేవస్థానం జరుగు అన్న దానం కు పెనుగంచిప్రోలు కు చెందిన నాయి బ్రాహ్మ ణుడు కొలిపాక వెంకటే శ్వర్లు ధర్మపత్ని తులశమ్మ, ముత్యాలమ్మ గుడి సెంటర్ పెనుగంచిప్రోలు వాస్తవ్యులు అన్నదానమునకు రూ.20,116 (ఇరవై వేల నుటపదహరు రూపాయలు) విరాళంగా ఆలయ కార్యనిర్వహణధికారి కిశోర్ కుమార్ కి సోమవారం అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.

రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి.. కొనకాళ్ళ సీతయ్య

గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) : ప్రతి ఒక్కరు రక్తదానము చేయండి ప్రాణాలు కాపాడండి అని కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామ నివాసి కుందేటి లక్ష్మీ ప్రియ, వయసు 45 సంవత్సరాలు ఓవరు బ్లీడింగ్ వల్ల స్థానిక రామా నర్సింగ్ హోమ్ లో చేరింది. డాక్టర్ వసుంధర పెద్ద ఆపరేషన్ చేయాలి రక్తము తక్కువగా ఉన్నది బి పాజిటు ఒక ప్యాకెట్ కావాలి అన్నారు జవ్వాజి గంగరాజు గారు ఫోన్ చేసి నాకు విషయం చెప్పినారు. వెంటనే మా ట్రస్సు సభ్యుడు ఏలూరు రోడ్లో బట్టలు షాపు శ్రీనివాస కట్ పీస్ యజమాని దేసు సురేషు వెళ్లి రక్తదానము చేసినారు. పేషెంట్ కి ఆపరేషన్ చేయడానికి ఏ ఇబ్బంది లేదు సకాలంలో రక్త దానము చేసిన సురేశునిలక్ష్మీ ప్రియ కుటుంబ సభ్యులు పలువురు అభినందిం చారు. సురేషు రక్త దానము చెయ్యటము ఐదవ సారి ప్రతి ఒక్కరు రక్తదానము చేయండి ప్రాణాలు కాపాడండి ఆరోగ్యంగా ఉన్నవారు ప్రతి మూడు నెలలకే ఒకసారి రక్తదానము చేయవచ్చు రక్తదానము చేయాలనుకునేవారు మీ గ్రూపు సెల్ నెంబరు మాకు తెలియపరచండి అవసరమైనప్పుడు మీ సేవలు ఉపయోగించుకుంటాం

వాసవి క్లబ్ కప్పల్స్ గుడివాడ వారి ఆధ్వర్యంలో 4వ జత నేత్రాల సేకరణ

గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) : స్థానిక సత్యనారాయణపురంలో జె.డి. పచ్చళ్ళ కంపెనీ అధినేత జిల్లా రఘుబాబు వారి మాతృమూర్తి జిల్లా సుధేష్ణ 78 (సం॥లు) వృద్ధాప్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. క్లబ్ పూర్వపు అధ్యక్షులు బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ ద్వారా వార్త తెలుసుకొని నేత్రదాన ప్రోత్సాహకులు, వాసవి క్లబ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదే మోహన్ బాబు ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ మహేష్ ద్వారా కార్నియాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వపు అధ్యక్షులు కోట సూర్య వెంకట రాము, కొత్తూరి లక్ష్మీనారాయణ, జిల్లా జాయింట్ సెక్రెటరీ నూకల లక్ష్మీ శివ జ్యోతి, డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్ రవ్వా గిరిజాదేవి, గుర్రం మురళీ, సముద్రాల వెంకన్న బాబు, గుండా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని జిల్లా రఘుబాబు కుటుంభ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

జనసేన ఆవిర్భావ సభ కన్వీనర్ గా మల్లాడి

కాకినాడ,మార్చి 3 (వార్తాప్రభ) : ఈ నెల 14వతేదీన పిఠాపురంలో నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభకు పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్తగా మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్,కాకినాడ జనసేన పార్టీ నాయకులు డా.మల్లాడి రాజేంద్ర ప్రసాద్ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మల్లాడి కృతజ్ఞతలు తెలిపారు. 14న పిఠాపురంలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు పనిచేసే గురుతర బాధ్యతను తనకు అప్పగించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఈ ఆవిర్భావ సభకు నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చేసి సభను జయప్రదం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు.

గుడివాడ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) : నెలలో మొదటి ఆదివారం కోతి బొమ్మ సెంటర్లోని ప్రభావతి గార్డెన్స్ లో గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు డా॥ తిపిర్నేనేని లక్ష్మి పెరుమాళ్ళు, కీర్తిశేషులు ప్రభావతి మరియు కీర్తిశేషులు చలసాని చౌదరి రాయన్ల జ్ఞాపకార్థం డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి చినఆవుటపల్లి వారి సహకారంతో నిర్వహించిన మెడికల్ క్యాంపులో సుమారు 50 మంది బాధితులు వైద్య సేవలను పొందారు. ఈ క్యాంపులో ఎముకల మరియు సాధారణ వ్యాధులకు సంబంధించిన విభాగాలకు చెందిన డా॥ కార్తీక్, డా॥ బి.బాలకృష్ణ, డా॥ లక్ష్మి మరియు డా॥ అశోక్ లు వైద్య సేవలను అందించారు. వైద్య సేవలు పొందిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడమేకాక, బి.పి., షుగరు, ఈసిజి మొదలగు పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, పూర్వ అధ్యక్షులు ఎ.సుబ్రహ్మణ్యేశ్వర రావు సీనియర్ సభ్యులు ఎ.జె.ప్రసాద్ మరియు వైద్య కళాశాల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ స్వామి, నర్సింగ్ విద్యార్థినీలు, ఫార్మసీ అసిస్టెంట్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కరాటే పోటీలలో పతకాలు సాధించిన గౌతమ్ స్కూల్ విద్యార్థులు..

గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) : శ్రీ జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఆల్ ఇండియా కరాటే – డో ఛాంపియన్ – 2024 -25 నందు పతకాలు సాధించిన గౌతమ్ స్కూల్ విద్యార్థులు.. ఫిబ్రవరి 23వ తేదిన చిలకలూరి పేట లోని శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఆల్ ఇండియా కరాటే -డో- ఛాంపియన్ షిప్ – 2024 -25 నిర్వహించారు. అందులో గుడివాడకు చెందిన గౌతమ్ స్కూల్ విద్యార్థి ఘనమైన ప్రతిభ చాటాడని ప్రిన్సిపాల్ పి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. 14 సంవత్సరముల లోపు బాలుర వ్యక్తిగత కటా విభాగములో బి. అఖిల్ కార్తికేయ ద్వితీయ స్థానం సాధించాడు. గెలుపొందిన విద్యార్థుల ను మరియు కోచ్ ఎన్. వెంకటే శ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

ఎ.ఎన్.ఆర్. కళాశాలలో బ్యాంకింగ్, ఫైనాన్స, ఇన్సురెన్స లో సర్టిఫికేట్ కోర్స్ ప్రారంభం

గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) : స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ మరియు డిపా ర్టుమెంటు ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆధ్వర్యంలో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సురెన్స్‌లో సర్టిఫికేట్ కోర్స్ ల ప్రారంభోత్సవం కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పి. రాజశేఖర్ రెడ్డి, లీడ్ ట్రైనర్ బజాజ్ ఫైనాన్స్ సర్వీసెస్ గుంటూరు ప్రసంగిస్తూ బి.కాం., ఎం.బి.ఎ. విద్యార్థులు విద్యార్థి దశనుంచే బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సురెన్స్ మీద ఆచరణాత్మక జ్ఞానం సాదించాలని పేర్కొన్నారు. దీనికోసం బజాజ్ ఫిన్ సర్వీసెస్ లిమిటెడ్ ఎప్పుడూ తమ సహాయ సహకారాలు అందించడానికి ముందుంటుందని మీలో ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను బజాజ్ ఫిన్ సర్వీసెస్ లిమిటెడ్ లింక్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. ఈ సర్టిఫికేట్ కోర్సులో 75% కంటే ఎక్కువ మార్కులు సాధించిన విధార్థులు బజాజ్ ఫిన్ సర్వీసెస్ లిమిటెడ్ లో ఉద్యోగ అవకాసం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ సర్టిఫికేట్ కోర్స్ లకు 80% హాజరు తప్పని సరియని తెలియ జేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, మచిలీపట్నం
EA 7/2025 EP 37
OS 26/1998
Between :
ఆళ్ళ లక్ష్మీబాయి
.....పిటీషనరు/డిహెచ్ఆర్
అండ్
ఉత్తవల్లి ఎలీషారాజు
.....రెస్పాండెంటు/జెడిఆర్
To.
ఉత్తవల్లి ఎలీషా రాజు (Ex service man)
S/o లేటు గోపాల రావు,
డోర్ నెంబర్ 20/579-3, రామాలయం దగ్గర, లక్ష్మణరావు పురం, మచిలీపట్నం

పై నెంబర్ EP/ పిటీషన్ లో Rule 22 పిటీషన్‌లో ప్రతి వాది అయిన మీకు నోటీసు నిమిత్తం 21-03-2025వ తేదీ నాటికి వాయిదా అయిఉన్నది. కావున ఆ తేదీ ఉదయం 10-30గటలకు మీరు స్వయముగా గాని న్యాయవాది ద్వారా గాని పై పేర్కొన్న కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయునని లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది 21-03-2025
ఇట్లు
A.V.R. Raju, MA, LLM
పిటీషనర్ తరపు న్యాయవాది
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నిలయం
రాబర్టుసన్‌పేట , మచిలీపట్నం
సెల్ : 9440109433

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, మచిలీపట్నం
EA 6/2023 EP 35/2023
OS 26/1998
Between :
ఆళ్ళ లక్ష్మీబాయి
.....పిటీషనరు/డిహెచ్ఆర్
అండ్
ఉత్తవల్లి ఎలీషారాజు
.....రెస్పాండెంటు/జెడిఆర్
To.
ఉత్తవల్లి ఎలీషా రాజు (Ex service man)
S/o లేటు గోపాల రావు,
డోర్ నెంబర్ 20/579-3, రామాలయం దగ్గర, లక్ష్మణరావు పురం, మచిలీపట్నం

పై నెంబర్ EP/ పిటీషన్ లో Rule 22 పిటీషన్‌లో ప్రతి వాది అయిన మీకు నోటీసు నిమిత్తం 21-03-2025వ తేదీ నాటికి వాయిదా అయిఉన్నది. కావున ఆ తేదీ ఉదయం 10-30గటలకు మీరు స్వయముగా గాని న్యాయవాది ద్వారా గాని పై పేర్కొన్న కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయునని లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది 21-03-2025
ఇట్లు
A.V.R. Raju, MA, LLM
పిటీషనర్ తరపు న్యాయవాది
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నిలయం
రాబర్టుసన్‌పేట , మచిలీపట్నం
సెల్ : 9440109433

శాసనమండలిలో ఖాళీ అవుతున్న రెండు యాదవ స్థానాలు యాదవులకే ఇవ్వాలి

● **అఖిల భారత యాదవ మహాసభ జనరల్ సెక్రెటరీ పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్ డిమాండ్**

విజయవాడ,మార్చి 3 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలో ప్రస్తుతం ఖాళీ అవుతున్న 5 స్థానాల లో రెండు స్థానాలు (యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి గార్లు) యాదవులు ప్రాతినిధ్యం వహిస్తున్నవని, ఆ స్థానాలు తిరిగి యాదవులకే కేటాయించాలని సోమవారం అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏలూరు రోడ్ లోని సీతారాంపురం లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ, విజయవాడ నగర నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అత్యధిక శాతం యాదవులు మద్దతు తెలపడం ఒక ముఖ్య కారణం కాగా, ఆది నుండి బీసీ లలో అత్యధిక జనాభా కలిగిన యాదవులు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న విషయం పార్టీ నాయకత్వము గుర్తు పెట్టుకోవాలని పెద్దిబోయిన కోరారు. టిడిపి పార్టీకి తమ యాదవ సంఘీయులు అందించిన సేవలు, అందిస్తున్న కొత్త పాత యాదవ నాయకులు ఏంతో మంది శాసనమండలి స్థానం పై ఆశాభావంతో ఉన్నారన్నారు. దామాషా ప్రకారం చట్ట సభల్లో సీట్లు ఎలాగో ఇవ్వడం లేదు, ఖాళీ అవుతున్న మా స్థానాలనే పార్టీలో క్రియాశీలకంగా ఉన్న, పార్టీ విజయానికి సహకరించిన టిడిపి యాదవ నేతలకు కేటాయించాలని తమ డిమాండ్ సమంజసమని పెద్దిబోయిన పేర్కొన్నారు. అంతే కాక ప్రత్యేకంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అప్పటి శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు ఆకస్మిక మరణం తర్వాత జిల్లాలో ఇంకో యాదవునికి అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం మీద ఖచ్చితంగా ఉందన్నారు..కానీ అప్పుడు అలా జరగలేదన్నారు. కనీసం ఇప్పుడైనా భర్తీ చేయాలనుకుంటున్న 5 ఎమ్మెల్సీ స్థానాలలో యాదవ్ జాతి నుంచి ఉన్న టిడిపి నేతలకు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా నామినేటెడ్ పదవులను ఇచ్చి పార్టీ లో కష్టపడ్డ యాదవులకు న్యాయం చేయవలసినదిగా,యాదవులకు సముచిత స్థానం కల్పించాలని,యాదవ కార్పోరేషన్ కి వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని, రాజధాని ప్రాంతంలో "యాదవ భవన్" నిర్మాణానికి స్థలం కేటాయించాలని సంఘాలకు అతీతంగా తెలుగుదేశం అధిష్టానాన్ని ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, పార్టి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు చెవుల ఆంజనేయులు యాదవ్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బట్ట సాంబశివ రావు యాదవ్, దాసరి రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం, కాకర్లమూడి
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 3/2025 **తేది. 03. 03. 2025.**

కృష్ణాజిల్లా, పెడన మండలం, కాకర్లమూడి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01. 04. 2025 నుండి 31. 03. 2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 17. 03. 2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
3)	స్వీపర్‌గా పనిచేయుటకు ఇద్దరు వ్యక్తి సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీమతి పరసా లక్ష్మికుమారి
సర్పంచ్
కాకర్లమూడ్డి గ్రామ పంచాయితీ

సం/- శ్రీమతి అన్నం రోహిణి వెంకట నాగ శిరీష
సెక్రటరీ
కాకర్లమూడి గ్రామ పంచాయితీ

విఘ్నేశ్వర స్వామికి వెండి కిరీటం దంతాలు బహుకరణ

పెడన,మార్చి 3 (వార్తాప్రభ) : పెడన పట్టణంలోని రెండో వార్డు లో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర భజన గుడి లోని స్వామివారికి పడమట వీధికి చెందిన ఉట్ల మహాదేవ మూర్తి నాగ సోమేశ్వరమ్మ దంపతులు వెండి కిరీటం వెండిదంతాలు వెండిజంజము స్వామివారికి సమర్పించారు ఈ మేరకు వెండి వస్తువులతో పురవీధులలో మేళతాళాలతో ఊరేగుతూ గుడి వద్దకు చేరుకుని ఆ ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు.

చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

● **గుడ్ సీడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాదరక్షలు పంపిణీ**

అమలాపురం,మార్చి 3 (వార్తాప్రభ) : ఉప్పలగుప్తం అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి విద్య నేర్పించాలని గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు సూచించారు.గోపవరం అంగన్వాడి కేంద్రంలోని 33 మంది చిన్నారులకు సర్పంచ్ కుంచే బుల్లియ్య (బాబాయ్) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ తరపున పాదరక్షలు, సాక్స్ లను చైర్మన్ రమణారావు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల విద్య వైద్యం కోసం రమణారావు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు,గ్రామ పెద్దలు అయితాబత్తుల వెంకట కృష్ణారావు, ఓగూరి విజయ్ కుమార్,కుంచే బాబులు,పందిరి సుబ్బరాజు,నేరేడుమిల్లి శ్రీనివాసరావు,మధుర వెంకటేష్,అంగన్వాడీ టీచర్లు గోసంగి బేబీ కుమారి,కుంచే దుర్గా భవాని,సిబ్బంది భారతీదేవి,సాయి దుర్గ,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తుక్కుగా చెత్త వాహనాలు..!

జి.కొండూరు,మార్చి 3 (వార్తాప్రభ) : స్వచ్ఛభారత్, స్వచ్ఛ మీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలను స్వచ్ఛతగా తీర్చిదిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలలో ప్రతి ఇంటి నుంచి తడి చెత్త-పొడి చెత్త సేకరణకై కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి గ్రామ పంచాయతీలకు ఎలక్ట్రిక్ వాహనాలను అందచేయడం జరిగింది.అయితే వాటిని కొన్ని రోజులు మాత్రమే వినియోగించారు. నిధులు కొరత కారణంగా పంచాయతీ పాలకులు,అధికారులు వాటి మెయింటెనెన్స్, వాటిని నడిపే కార్మికులకు వేతనాలు చెల్లించడంలో ఇబ్బందులు తలెత్తడంతో వాటిని కొన్నేళ్లుగా మూలన పెట్టారు. వాహనాలు వాడుకలో లేకపోవడంతో తుప్పు పట్టి తుక్కుగా మారిపోయాయి.లక్ష్యం మంచిదే అయినప్పటికీ వాహనాల నిర్వహణకు నిధులు వెచ్చించకపోవడంతో లక్షల పెట్టి కొనుగోలు చేసిన వాహనాలు చివరకు తుక్కుగా మారిపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇలా చేయడం ప్రజాధనం వృధా చేయడం కాదా? అని ప్రశ్నిస్తున్నారు.

ఘనంగా ఆమంచి వారి వివాహ వేడుక

గుంటూరు,మార్చి 3 (వార్తాప్రభ) : ప్రముఖ సినీ నటులు, జర్నలిస్ట్ దివంగత ఏవీఎస్ సోదరుడు బ్రహ్మశ్రీ ఆమంచి విజయభాస్కర శాస్త్రి, శ్రీమతి కరుణశ్రీ ల జ్యేష్ట పుత్రిక చి. ల. సౌ. విద్యాధరి.. ..ఏలూరు వాస్తవ్యులు బ్రహ్మశ్రీ బిదురు సూర్యనారాయణ మూర్తి, శ్రీమతి అన్నపూర్ణ ల పుత్రుడు చి. వెంకట కమల సాయికుమార్ ల వివాహం ఆదివారం ఉదయం గుంటూరు ఆర్ అగ్రహారం శ్రీ వేంకటేశ్వరస్వామి అలయ కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది.వివిధ రాజకీయ పక్షాల....వివిధ రంగాల ప్రముఖులు, పలు ప్రభుత్వ శాఖ ల ఉన్నతాధికారులు, బంధు మిత్రులు, పెద్ద సంఖ్య లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వైభవంగా శిరసనగండ్ల వారి వివాహ వేడుక

గుంటూరు,మార్చి 3 (వార్తాప్రభ) : సీనియర్ జర్నలిస్ట్ శ్రీ శిరసనాగండ్ల సత్యనారాయణ శర్మ, శ్రీమతి వనజ దంపతుల జ్యేష్ట కుమార్తె చి. ల. సౌ. లలిత.....ప్రకాశం జిల్లా దర్శి వాస్తవ్యులు బ్రహ్మశ్రీ వడ్లమాని శ్రీనివాస శాస్త్రి, శ్రీమతి వెంకట నాగ భారతి దంపతుల కుమారుడు చి. సత్య భరద్వాజ శర్మ ల వివాహం ఆదివారం గుంటూరు సంపత్ నగర్ రంగమండపం లో వైభవంగా జరిగింది.వివిధ రాజకీయ పక్షాల....వివిధ రంగాల ప్రముఖులు, పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, బంధు మిత్రులు, పెద్ద సంఖ్య లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

స్థిరాస్తి రంగ అభివృద్ధికి అనుగుణంగా ప్రభుత్వ సంస్కరణలు : నారెడ్కో

● **చంద్రబాబు దూరదృష్టి ఫలితంగా స్థిరాస్తి రంగంలో గణనీయమైన మార్పు**

విజయవాడ,మార్చి 3 (వార్తాప్రభ) : పట్టణాభివృద్ధి, రెవెన్యూ ప్రక్రియలను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలను నారెడ్కో ఆంధ్ర ప్రదేశ్ శాఖ స్వాగతించింది. వ్యాపార సామర్థ్యాన్ని పెంపొందించడానికి, వేగవంతమైన అనుమతులు, నియంత్రణ పద్ధతులలో పారదర్శకతను సాధించడానికి ఈ విధానపరమైన మార్పులు దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. విజయవాడలోని మాలక్ష్మి ఛాంబర్స్‌లో సంస్కరణల ప్రభావం గురించి నారెడ్కో ప్రతినిధులు మీడియాకు వివరించారు. నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దే చక్రధర్ మాట్లాడుతూ రహదారి కనీస వెడల్పును 40 అడుగుల నుంచి 30 అడుగులకు తగ్గించడం వల్ల అనధికారిక లేఅవుట్ల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఖచ్చితంగా మెరుగైన ప్రణాళికకు దోహదపడుతుందన్నారు. ప్రత్యేక పార్కింగ్ ను అనుమతిస్తూ ఆమోదం తెలపడం భవన నిర్మాతలకు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రశంసించారు. అనుమతులను వేగవంతం చేసి, అధికార యంత్రాంగంలో జాప్యాన్ని తగ్గించేందుకు డిపిఎంఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఆధునీకరించడం మంచి అంశ మని చక్రధర్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, రోడ్డు వెడల్పుకు సంబంధించిన భూమి కోల్పోయిన ప్రదేశంలోనే టిడిఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) ఉపయోగించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్థిరాస్తి రంగ భవిష్యత్తుకు ఉపయుక్తమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నివాస ప్రాపర్టీలు, లేఔట్ ప్లాట్లలో పెట్టుబడి పెట్టడానికి ప్రస్తుతం అత్యుత్తమ సమయమన్న చక్రధర్, రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టి కలిగిన అభివృద్ధి విధానాలు మరియు కార్యక్రమాలతో, రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన వృద్ధిని సాధించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, రాష్ట్రం అపూర్వమైన అభివృద్ధిని చూస్తోందని, ఇది పెట్టుబడిదారులు, గృహ కొనుగోలుదారుల కోసం ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతోందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గాథలో భాగస్వామ్యం కావడానికి వచ్చిన అవకాశాన్ని కోల్పోరాదని చెప్పారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ప్రయోజనకరమైన విధాన సవరణలను వివరించారు. హై రైజ్ భవనాలకు అంతర్గత స్థల ప్రణాళికకు ఎత్తు పరిమితులను తొలగించడం అత్యావశ్యకమన్నారు. పెద్ద రహదారులకు ఆనుకుని ఉన్న చిన్న స్థలాలకు సంబంధించి సెట్ బ్యాక్ సడలింపులను సమర్థించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, అనుమతుల ప్రక్రియల మెరుగుదలకు విభిన్న విభాగాల సమన్వయం అవసరమన్నారు. ఫైర్, రెవెన్యూ, ఎయిర్‌పోర్ట్ విభాగాలను ఒకే విండో వ్యవస్థలో సమీకరించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఫైర్ సేఫ్టీ విధానాల ఆధునీకరణ కూడా అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు, భవన నిర్మాతలపై ఆర్థిక ఒత్తిడిని తగ్గించేందుకు ఫీజు చెల్లింపులను విడతలుగా అనుమతించే ప్రతిపాదనను స్వాగతించారు. 500 చదరపు మీటర్ల స్థలాల నుంచి బేస్‌మెంట్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం భూమి వినియోగాన్ని సమర్థంగా మార్చగలదన్నారు. సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ రెవెన్యూ రంగానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించారు. భూమి రిజిస్ట్రేషన్ సాఫ్ట్‌వేర్ ఆధునీకరణ, కుటుంబ విభజన డీడ్లపై ఒకే విధమైన ఛార్జీలు అమలు చేయడం వంటి చర్యలను సూచించారు. నాలా చట్టాన్ని రద్దు చేయడం వల్ల ప్రభుత్వానికి రెవెన్యూ నష్టాలు ఉన్నప్పటికీ, ఇది ప్రాజెక్టుల వేగవంతమైన ఆరంభానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్న నారెడ్కో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వ పురోగమన చర్యల పట్ల పూర్తి విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ సంస్కరణలు పట్టణాభివృద్ధి, పరిపాలనా సామర్థ్యం, ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడింది. పి.వి. కృష్ణా, వంశీ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సంస్కరణలపై వారి మద్దతును వ్యక్తం చేస్తూ పరిశ్రమకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన వైసిపి నేత తన్నీరు..

పెనుగంచిప్రోలు, మార్చి 3 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు గ్రామంలో తంబరేణి ఫంక్షన్ హాల్ నందు జొన్నలగడ్డ నాగేశ్వరరావు (లేటు) - చిట్టెమ్మ కుమారుని వివాహం వేడుకలో పాల్గొని నూతన వధూవరులను జగ్గయ్యపేట నియోజకవర్గ వై ఎస్ ఆర్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు వూట్ల నాగమణి, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి,రాష్ట్ర ఎస్ సి విభాగం కార్యదర్శి కన్నమాల శామ్యూల్, దార్ల ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులకు వెలకట్టేశారు !?

చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 3 (వార్తాప్రభ) : మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నూతన మద్యం పాలసీలో షాపులు దక్కించుకున్న వ్యాపారులు ప్రజా అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ పలుకుబడి ఉపయోగించి ఆవాసాలు,అభ్యంతరకర ప్రదేశాలలో షాపులు ఏర్పాటు చేసి వ్యాపార కార్యకలాపాలు సాగించడంలో అధికారుల అండతో ఆధిపత్యం చూపారన్నది నిర్వివాదాంశం.అపై ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ బార్లను తలపించెలా సకల హంగులతో అనధికార పర్మిట్ రూమ్ లను ఏర్పాటు చేసి యధేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నా సంభందిత అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడం వెనుక రహస్యమేమిటన్నది జగద్విదితమే.మద్యం విక్రయాల్లో వ్యాపారులు అడుగడుగునా నిభందనలు అతిక్రమిస్తున్నా సంభందిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.దీంతో మరో అడుగు ముందుకేసిన మద్యం సిండికేట్ తమకు అనుకూలమైన కొంతమంది అధికారులతో కలిసి బెల్ట్ షాపులపై దాడులు చేయించి సిండికేట్ సభ్యులే మధ్యవర్తులుగా మారి నయానో భయానో వ్యవహారం చక్కబెట్టేస్తున్నారన్న విమర్శలు కోకొల్లలు.

హాట్ టాపిక్ గా సిండికేట్ బంపరాఫర్!?

యధేచ్ఛగా ప్రభుత్వ నియమావళిని ఉల్లంఘించి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తూ అక్రమార్జనకు తెరలేపిన మద్యం సిండికేట్ తాజాగా బెల్ట్ షాపులకు వెలకట్టి బంపరాఫర్ ప్రకటించడం హాట్ టాపిక్ గా మారింది.చల్లపల్లి మండలంలో షాపులు ఏర్పాటులో స్థానికులు , నిర్వాసితుల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చినా సంభందిత అధికారులు , మద్యం వ్యాపారులు తమ చాతుర్యం ప్రదర్శించి ప్రజా అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా పంతం నెగ్గించుకుని చల్లపల్లి సాగర్ థియోటర్ ప్రక్కన , నివాస గృహాలు, వారపు సంత,రైతుబజారుకు కూతవేటు దూరంలో ఒకటి, బందర్ రోడ్డులో ఆవాస ప్రాంతం, రిలయన్స్ మాల్ పక్కన రెండు , లక్ష్మీపురం లో ఒక లైసెన్స్ షాపు మొత్తం నాలుగు షాపులు ఉన్నాయి. లైసెన్స్ షాపు ఉన్న ప్రాంతంలో బెల్ట్ షాపు నిర్వహణకు రిఫండబుల్ డిపాజిట్ రూ యాభై వేలు , లైసెన్స్ షాపులకు దూరంగా ఉండే గ్రామాల్లో బెల్ట్ కు రూ లక్ష రూపాయలు చెల్లించాలని , ఇదే సమయంలో ప్రతి క్వార్టర్ ఎంఆర్పి ధరపై పది రూపాయలు అదనంగా చెల్లించి తాము సూచించిన షాపులోనే సరుకు కొనుగోలు చేయాలన్నది సిండికేట్ బంపరాఫర్ సారాంశం.

ఇందుకుగాను... బెల్ట్ షాపు కోసం సిండికేట్ కు చెల్లించిన రిఫండబుల్ డిపాజిట్ మొత్తం వడ్డీ లేకుండా రెండేళ్ల తర్వాత తిరిగి చెల్లిస్తాం ! ఎంఆర్పి ధర కంటే ప్రతి క్వార్టర్ బాటిల్ కు బెల్ట్ వాళ్ళు పది రూపాయల అదనపు చెల్లింపుకు గాను ప్రతి క్వార్టర్ పై ముప్పై రూపాయల నుండి ఎంతైనా మీ అవకాశాన్ని బట్టి అమ్ముకుని దోచేసుకోవచ్చు !ఈ కండీషన్లకు ఇష్టమైతే సిండికేట్ తో కలిసి నడవండి లేకపోతే ఇబ్బందులు తప్పవని అల్టిమేటం.సిండికేట్ తో కలిసొస్తే డిపార్ట్మెంట్ రైడింగ్ సహా ఏ ఇబ్బందులూ ఉండవని లేకుంటే కేసులు ఎదుర్కోవడంతో పాటు ఆర్థిక నష్టం తప్పదని , డిపార్ట్మెంట్ ది మా మాటేనని ఆలోచించుకోవాలని సిండికేట్ ' ఉచిత సలహా తరహాలో బెదిరింపులు!

అధికారుల వైకరేమిటో... షాపుల ఏర్పాటు మొదలు మద్యం విక్రయాల్లో అడుగడుగునా అవకతవకలు జరుగుతున్నా సంభందిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది.ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అక్రమాలను ఉక్కుపాదంతో అణచివేయాల్సిన సంభందిత అధికారులు నూతన మద్యం పాలసీ నియమనిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటారో లేక మద్యం సిండికేట్ అడుగులకు మడుగులొత్తుతూ అక్రమాలను ప్రోత్సహిస్తారో వేచిచూడాలి.

జనసేన ఆవిర్భావ సభ కన్వీనర్ గా మల్లాడి రాజేంద్రప్రసాద్

కాకినాడ,మార్చి 3 (వార్తాప్రభ) : ఈ నెల 14వతేదీన పిఠాపురంలో నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభకు పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్తగా మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్,కాకినాడ జనసేన పార్టీ నాయకులు డా.మల్లాడి రాజేంద్ర ప్రసాద్ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మల్లాడి కృతజ్ఞతలు తెలిపారు.14న పిఠాపురంలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు పనిచేసే గురుతర బాధ్యతను తనకు అప్పగించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఈ ఆవిర్భావ సభకు నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చేసి సభను జయప్రదం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188